మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 14 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada






# నివురుగప్పిన నిప్పులా భారత్-చైనా సరిహద్దు

- ఏసమయంలోనైనా సాయుధ ఘర్షణకు అవకాశం
- అమెరికా ఇంటెలిజెన్స్ హెచ్చరికలు
- సరిహద్దు వివాదం మా ద్వైపాక్షిక సంబంధాలను ప్రతిబింబించదు: చైనా




వాషింగ్టన్ (ప్రజా మంటలు): భారత్-చైనా మధ్య సాయుధ ఘర్షణ జరిగే అవకాశాలున్నాయని అమెరికా నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈమేరకు అమెరికాకు చెందిన డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (డీఎన్ఐ) ముప్పు అంచనాల వార్షిక నివేదికను ఇటీవల విడుదల చేసింది.ఇప్పటికే ఇరు దేశాలు భారీ సంఖ్యలో దళాలను సరిహద్దులకు తరలించాయని పేర్కొంది. "ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందికరంగానే ఉంటాయి. సరిహద్దు వివాదం దీనికి ప్రధాన కారణంగా నిలుస్తుంది. 2020 తర్వాత సరిహద్దుల వద్ద చెప్పుకోదగ్గ ఘర్షణలు చోటు చేసుకోలేదు. కానీ, దళాలను మాత్రం భారీగా మోహరించారు. ఇలాంటి సమయంలో చోటుచేసుకొనే అపోహలు, తప్పుడు అంచనాలతో సాయుధ ఘర్షణ ముప్పు పొంచిఉంది" అని డీఎన్ఐ తన నివేదికలో వెల్లడించింది.డ్రాగన్ సైబర్ ఆపరేషన్లకు కూడా పదునుపెడుతుందని అంచనా

# జమిలి ఎన్నికలకు రామ్‌నాథ్ కమిటీ ఒకే..



- అమలుకు రెండంచెల విధానం
- హంగ్ వస్తే.. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి
- కమిటీ నివేదికలో కీలకాంశాలు
- రాష్ట్రపతి ముర్ముకు చేరిన వివరాలు - 18,629 పేజీల నివేదిక అందచేసిన రామ్‌నాథ్ కోవింద్ - 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): సమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్ంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు

మిగతా 2లో..

## ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నారు

- ఎన్నికలు లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం
- కోవింద్ కమిటీ సిఫార్సులపై కాంగ్రెస్ ఫైర్



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): మరోవైపు రామ్‌నాథ్ కోవింద్ కమిటీ జమిలి ఎన్నికలకు సిఫారసు చేయడంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. "వన్ నేషన్ - నో ఎలక్షన్ " అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు నిధుల కొరత

- పార్టీ ఖాతాలను ఎన్డీయే కావాలనే స్థంభింపజేసింది
- లోక్‌సభ ఎన్నికల వేళ ఖర్గే ఆందోళన
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కోసం ప్రజలంతా కలిసిరావాలని పిలుపు



దిల్లీ (ప్రజా మంటలు): తమ దగ్గర డబ్బు లేదని, తీవ్రస్థాయిలో నిధుల కొరతను ఎదుర్కొంటున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు.పార్టీ బ్యాంకు ఖాతాలను భాజపా నేతృత్వంలోని ఎన్డీయే స్తంభింపజేసిందని ఆరోపించారు.

మిగతా 2లో..

## మమతకు తీవ్రగాయం



కోల్‌కతా (ప్రజా మంటలు): పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తీవ్ర గాయాలయ్యాయి. ఆమె తల నుదుటిపై భారీ గాయమైంది. ఈ విషయాన్ని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ.. ఎక్స్'ట్విటర్'లో వెల్లడించింది.మమతా తలకు గాయమైన ఫోటోను షేర్ చేసింది. ఆసుపత్రి బెడ్‌పై మమతా పడుకొని ఉండగా.. ఆమె తల నుదుటి భాగాన గాయమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. ముఖం

మిగతా 2లో..

## నేడు మల్కాజ్‌గిరిలో మోదీ రోడ్‌షో

- రేపు నాగర్‌కర్నూల్‌లో బహిరంగసభ
- ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు



హైదరాబాద్ (ప్రజా మంటలు): ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన ఖరారైంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. కేరళ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయంకు రేపు సాయంత్రం 4:50 గంటలకు ప్రధాని చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మల్కాజ్‌గిరికి వెళ్లనున్నారు. సాయంత్రం 5:15 గంటల నుంచి 6:15 గంటల వరకు మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు 1.2 కిలోమీటర్లు మోదీ రోడ్‌షో నిర్వహించనున్నారు. రోడ్‌షో అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకోనున్న ఆయన రాత్రికి అక్కడే బస చేయనున్నారు.శనివారం ఉదయం 10:45 గంటలకు రాజ్‌భవన్ నుంచి బేగంపేట విమానాశ్రయానికి

మిగతా 2లో..

## కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్, బల్వీందర్

- ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీలో ఆమోదం



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): భారత ఎన్నికల సంఘం కొత్త ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధులను ఎన్నికల సంఘం నియమించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కమిటీతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎన్నికల కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా చేయడం, అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ కారణంగా ఈ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ అయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ గురువారం సమావేశమైంది. కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. కమిటీ సభ్యుల్లో ఒకరైన కాంగ్రెస్ నేత అధీర్ రంజన్

మిగతా 2లో..

## ఎన్నికల కోడ్ సమయం ఆసన్నం

కసరత్తు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రెపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి. ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్ విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ

మిగతా 2లో..

## నేటినుంచి 'టిజి' అమలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హనుమకొండ (ప్రజా మంటలు): టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ

మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రం కీలక నిర్ణయం

దిగొచ్చిన పెట్రో ధరలు

- లీటరుకు రూ.2 తగ్గిస్తూ కేంద్రం ప్రకటన




న్యూఢిల్లీ (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రం కీలక నిర్ణయం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అధిక ఇంధన ధరలతో అవస్థలు పడుతున్న వాహనదారులకు ఉపశమనం కలిగించే ప్రకటన చేసింది. పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.2 చొప్పున తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు సవరించిన ఈ ధరలు శుక్రవారం ఉదయం 6గంటల నుంచి అమలులోకి వస్తాయని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ తెలిపింది.చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను దేశవ్యాప్తంగా సవరిస్తున్నట్లు సమాచారం ఇచ్చాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రిత్వశాఖ శాఖ వెల్లడించింది. ఈ తగ్గింపు నిర్ణయం వినియోగదారులకు ఊరటనిస్తుందని, డీజిల్‌తో నడిచే 58 లక్షల గూడ్స్ వాహనాలు, ఆరు కోట్ల కార్లు, 27 కోట్ల ద్విచక్రవాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంది. లీటర్ పెట్రోల్‌పై ?2 తగ్గిస్తూ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇకపై దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.94.72; ముంబయిలో రూ.104.21; కోల్‌కతా రూ.103.94, చెన్నై రూ.100.75గా ఉండనున్నాయి.సవరించిన ధరల ప్రకారం లీటర్ డీజిల్

మిగతా 2లో..


## మల్కాజ్‌గిరి, ఆదిలాబాద్ స్థానాలకు భారాస ఎంపీ అభ్యర్థులు ఫైనల్ : కేసీఆర్



హైదరాబాద్ (ప్రజా మంటలు): మరో రెండు లోక్‌సభ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సక్కును ప్రకటించగా..మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి పేరును ఫైనల్ చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వీరిద్దరి పేర్లను అధికారికంగా నేడు వెల్లడించింది బీఆర్ఎస్. దీంతో పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి వరకు బీఆర్ఎస్ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. కాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ నేడు భేటీ అయ్యారు.. నందినగర్‌లోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రానున్న లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయడంపై చర్చించారు. ఈఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ మంత్రులు వేణుగోపాలచారి, జోగు రామన్న తదితరులు పాల్గొన్నారు. అయితే కేసీఆర్ సమావేశానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ భేటీలోనే రెండు పార్లమెంట్ స్థానాల అభ్యర్థి ఎంపిక విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..

## ప్రజా నాడి




## గొర్రెల కుంభకోణం కేసు..

- మరో ఇద్దరు ఉద్యోగుల అరెస్టు



హైదరాబాద్ (ప్రజా మంటలు): గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో మరో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. రంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు ప్రభుత్వ అధికారులను ఏసీబీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ గుత్తేదారులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడారని దర్యాప్తులో తేలింది. రైతుల నుంచి గొర్రెలను ప్రైవేటు వ్యక్తుల సాయంతో సేకరించారని గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతులకు ఇవ్వాల్సిన రూ.2.10 కోట్లును గుత్తేదారుల ఖాతాల్లోకి జమ చేయడానికి నిందితులు సహకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం ఇద్దరిని అరెస్టు చేసి ఏసీబీ కోర్టు న్యాయమూర్తి నివాసంలో హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## త్వరలోనే టెట్

- నోటిఫికేషన్‌కు రాష్ట్ర సర్కారు పచ్చజెండా - రెండు రోజుల్లో ఉత్తర్వులు
- మూడు లక్షల మందికి ఊరట

హైదరాబాద్ (ప్రజా మంటలు): మెగా డీఎస్సీకి ముందే టెట్ నిర్వహించేందుకు సర్కారు పచ్చజెండా ఊపింది. గత నెల 29న రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 11062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 4 నుంచి అర్హత గల అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను సైతం స్వీకరిస్తోంది. అయితే డీఎస్సీ రాయాలంటే ముందుగా టెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది.ఈ నేపథ్యంలో ఇటీవల బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి డీఎస్సీకి ముందే టెట్ నిర్వహించాలన్న అభ్యర్థనలు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన సర్కారు డీఎస్సీకి ముందే వీలైనంత త్వరగా టెట్ నిర్వహించాలంటూ పాఠశాల విద్యా కమిషనర్‌కి ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయంతో దాదాపు మూడు లక్షల మంది అభ్యర్థులకు ఊరట లభించనుందని అంచనా. త్వరలోనే టెట్ నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యాశాఖ జారీ చేయనుంది. ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్? జారీ, దరఖాస్తు స్వీకరణ జరిగింది.



## 'పది'లో నిముషం నిబంధన ఎత్తివేత

- 5 నిముషాల ఆలస్యమైనా అనుమతి

హైదరాబాద్ (ప్రజా మంటలు): 10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొంత కాలం నుంచి అమలులో ఉన్న నిమిషం నిబంధనను ఎత్తివేసింది. పరీక్షా కేంద్రానికి హాజరయ్యేందుకు 5 నిమిషాల గ్రేస్ టైం ఇచ్చింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కాస్త టెన్షన్ లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన గ్రేస్‌టైమ్ కారణంగా విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. కాగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఎగ్జామ్ సెంటర్ల వద్ద సెల్‌ఫోన్‌లను నిషేధించారు. అలాగే జిరాక్స్ సెంటర్లను మూసేస్తారు. 144 సెఓన్ అమల్లో ఉంటుంది. గతంలో లీకేజ్ అనుభవాల దృష్ట్యా పకడ్బందీ చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది.

మొదటి పేజీ తరువాయి



# జమిలి ఎన్నికలకు రామ్‌నాథ్ కమిటీ ఒకే..

ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది. కాగా దేశంలో ఏకకాల ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ పలు సిఫార్సులు చేసింది.

ఇందులో ముఖ్యమైన అంశం ఏకకాల ఎన్నికలను పునరుద్ధరించడం. లోక్‌సభతో పాటే రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. ఒకవేళ హంగ్ పార్లమెంట్/అసెంబ్లీ లేదా అవిశ్వాస తీర్మానం వంటి పరిస్థితులు చోటుచేసుకున్నట్లయితే కొత్త సభను ఏర్పాటుచేయడం కోసం.. ఐదేళ్లలో మిగిలిన కాలానికి తాజాగా ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేసింది.

**ఏకకాల ఎన్నికల పునరుద్ధరణ:** స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నిర్వహించిన ఏకకాల ఎన్నికలను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని కోవింద్ కమిటీ ప్రధానంగా ప్రస్తావించింది. ఏటా పలుమార్లు ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వం, వ్యాపారాలు, కార్మికులు, కోర్టులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, పౌర సమాజంతోపాటు వివిధ భాగస్వామ్య పక్షాలపై గణనీయమైన భారం పడుతోందని తెలిపింది. ఏకకాల ఎన్నికల వల్ల అభివృద్ధితోపాటు సామాజిక ఐక్యతకు దోహదం చేస్తాయని పేర్కొంది. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంతోపాటు భారత పౌరుల ఆకాంక్షలను సాకారం చేయడంలో సాయపడతాయని అభిప్రాయపడింది.

**రెండు దశల్లో :** జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు రెండంచెల విధానాన్ని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. తొలుత లోక్‌సభతోపాటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం. రెండో దశలో.. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 100 రోజుల్లోపు మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఎన్నికలు జరపాలని నివేదికలో తెలిపింది.

**హంగ్ వస్తే :** ఒకవేళ హంగ్ పార్లమెంట్ లేదా అవిశ్వాస తీర్మానం వంటి పరిస్థితులే వస్తే.. మిగిలిన సభా కాలానికి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. ఐదేళ్లలో మిగిలిన కాలపరిమితికి మాత్రమే అవి వర్తిస్తాయి. అసెంబ్లీల విషయానికొస్తే.. కొత్తగా ఏర్పడిన లోక్‌సభ పదవీకాలం ముగిసేవరకు (ముందస్తుగా రద్దైతే తప్ప) కొనసాగుతాయి.

**రాజ్యాంగ సవరణ:** అమల్లోకి తేవాలంటే ఆర్టికల్ 83 (పార్లమెంటు కాలవ్యవధి), ఆర్టికల్ 172 (రాష్ట్రాల అసెంబ్లీల గడువుకు సంబంధించిన) రాజ్యాంగ సవరణ చేయాలి. ఇందుకోసం రాష్ట్రాల ఆమోదం అవసరం లేదు. మున్సిపాలిటీ, పంచాయతీలకు ఏకకాల ఎన్నికల కోసం ఆర్టికల్ 324ఏ, ఓటర్ల జాబితా, గుర్తింపుకార్డుల కోసం ఆర్టికల్ 325ను సవరించాలి. ఇందుకు రాష్ట్రాల ఆమోదం అవసరం.

**ప్రణాళిక అవసరం:** మొత్తంగా ఏకకాల ఎన్నికలను నిర్వహించేందుకు చట్టబద్ధత కలిగిన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసుకోవాలని సూచించింది. ఈ సమయంలో ఏకకాల ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, పోలింగ్, భద్రతా సిబ్బంది వంటి ఏర్పాట్ల కోసం కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు ప్రణాళికలను రూపొందించుకోవాలని కోవింద్ కమిటీ నివేదిక సిఫార్సు చేసింది.

## నివురుగప్పిన నిప్పులా భారత్-చైనా సరిహద్దు

వేసింది. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకొనే అవకాశాలున్నాయని హెచ్చరించింది. 2020 ఘర్షణ తర్వాత నుంచి భారత్-చైనా సరిహద్దుల్లో(న్యా) ప్రాజెక్టులను చాలా దూకుడుగా చేపడుతున్నాయని అమెరికా నివేదికలో పేర్కొన్నారు. ఇరువైపులా ఎల్‌సీఏ వెంట 50,000 మందిని మోహరించినట్లు వెల్లడించారు.ఇస్లామాబాద్ వైపు నుంచి ఏమాత్రం బలమైన కవ్వింపు చర్యలు చోటుచేసుకొన్నా.. భారత్-పాక్ మధ్య సాయుధ ఘర్షణ మొదలయ్యే అవకాశాలున్నట్లు డీఎన్ఐ రిపోర్టు వెల్లడించింది. "భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు 2021 తర్వాత నుంచి కొంత తగ్గాయి. ఈ సమయంలో భారత్ దేశీయ అంశాలపై దృష్టిసారించగా.. పాక్ అంతర్గతంగా మిలిటెంట్ దాడుల కారణంగా ఆందోళన చెందుతోంది. ఈ సమయాన్ని ఏ వర్గం ద్వైపాక్షిక సంబంధాలను బలపర్చుకోవడానికి వినియోగించుకోలేదు. భారత వ్యతిరేక సాయుధ గ్రూపులను బలపర్చిన సుదీర్ఘ చరిత్ర పాక్‌కు ఉంది. ఆ సమయంలో భారత ప్రభుత్వం ఇస్లామాబాద్ కవ్వింపులు సాయుధ ఘర్షణకు దారి తీయవచ్చు" అని పేర్కొంది.ఇప్పటికే జబూటీ, కంబోడియాలో సైనిక స్థావరాలను నిర్మించిన చైనా.. మరిన్ని దేశాల్లో వీటిని ఏర్పాటుచేయడంపై దృష్టిపెట్టవచ్చని అమెరికా అభిప్రాయపడింది. ముఖ్యంగా మయన్మార్, క్యూబా, పాకిస్థాన్, సీషెల్స్, శ్రీలంక, తజికిస్థాన్, టాంజానియా, యూఏఈ వంటి దేశాలు బీజింగ్ దృష్టిలో ఉన్నాయని వెల్లడించింది.

**భారత్‌తో సరిహద్దు వివాదం మా ద్వైపాక్షిక సంబంధాలను ప్రతిబింబించదు: చైనా**

భారత్‌తో సరిహద్దు వివాదం ద్వైపాక్షిక సంబంధాలను పూర్తిగా ప్రతిబింబించదని చైనా పేర్కొంది. ఆ దేశ విదేశాంగశాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ దీనిని వెల్లడించారు.ఇరు పక్షాల మధ్య అపనమ్మకాన్ని తొలగించి విశ్వాసాన్ని పెంచుకొనేందుకు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సరిహద్దుల్లో బలగాల మోహరింపు వల్ల ఇరు పక్షాలకు ఉపయోగం లేదని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చేసిన వ్యాఖ్యలపై వెన్‌బిన్ మాట్లాడుతూ ద్వైపాక్షిక సంబంధాల్లో సరిహద్దు వివాదానికి తగిన స్థానం ఇవ్వాలన్నారు."సరిహద్దు వివాదం వీలైనంత త్వరగా పరిష్కరించుకోవడమే ద్వైపాక్షిక ప్రయోజనాలను కాపాడుతుందని ఇరు దేశాలు బలంగా నమ్ముతున్నాయి. భారత్-చైనా మధ్య ఉన్న ఒప్పందాలు, నాయకుల మధ్య అవగాహనను ఉభయపక్షాలు కొనసాగిస్తాయని నమ్ముతున్నాను. దౌత్య, సైనిక మార్గాల్లో కమ్యూనికేషన్లను కొనసాగించాలి. సరిహద్దు వివాదంలో ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి. పరస్పర విశ్వాసం పెంచుకొని అపోహలను తొలగించుకోవాలి. సంప్రదింపుల వేదికను ఏర్పాటు చేసుకొని సహకరించుకోవాలి. అడ్డంకులను సృష్టించకుండా చూసుకోవాలి" అని వాంగ్ పేర్కొన్నారు. ఈ విషయంలో భారత్ కూడా చైనాతో కలిసి పనిచేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ "ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాలను అమలును పర్యవేక్షించుకోవడం సమష్టి ప్రయోజనాలకు సంబంధించిన అంశం. రెండు దేశాల మధ్య గత నాలుగేళ్లుగా చూస్తున్న ఉద్రిక్తతల వల్ల ఎవరికీ ఉపయోగం లేదు" అని వ్యాఖ్యానించారు. పొరుగుదేశం రాతపూర్వక ఒప్పందాలను పాటించకపోవడం ఆందోళనకర విషయమన్నారు. సరిహద్దుల్లో 2020లో చోటుచేసుకున్న రక్తపాతానికి చైనానే కారణమన్నారు. టోక్యోలో అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన రైసినా రౌండ్‌టేబుల్ ప్రారంభ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. వీటిపై నేడు చైనా ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ స్పందించారు.

## మమతకు తీవ్రగాయం

మీదుగా మెడ వద్దకు రక్తం కారుతూ కనిపిస్తున్నారు. 'మా చైర్‌పర్సన్ మమతా బెనర్జీ గాయపడ్డారు. దయచేసి ఆమెకోసం ప్రార్థించండి' అంటూ ట్వీట్ చేశారు. అయితే మమతా బెనర్జీ గురువారం ఇంట్లో ప్రమాదవశాత్తు గాయపడినట్లు.. దీంతో వెంటనే ఆమెను కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రికి తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్నికల కోడ్ సమయం ఆసన్నం

ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా సెప్టెంబర్ 30, 2024లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు గతేడాది కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

## మల్కాజ్‌గిరి, ఆదిలాబాద్ స్థానాలకు భారాస ఎంపీ అభ్యర్థులు ఫైనల్ : కేసీఆర్

ఇక గత లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన నగేష్ ఇటీవలే బీజేపీలో చేరారు. దీంతో బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ అయిన సోయం బాపురావును కాదని కాషాయ పార్టీ నగేష్‌కు టికెట్ కూడా కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు లోక్ సభ టికెట్ కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చింది.

## ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నారు

రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని బీజేపీ కోరుకుంటోందని హస్తం పార్టీ ఆరోపించింది. వచ్చే ఎన్నికల్లో పూర్తి మెజార్టీ, 400 సీట్లను ఇవ్వాలని, ప్రజలను ప్రధాని నరేంద్ర మోదీ కోరుతున్నారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ గుర్తుచేశారు. అందులో భాగంగానే కోవింద్ ప్యానెల్ నివేదిక బయటకు వచ్చిందని ఆరోపించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, అసలు ఎన్నికలు లేకుండా చేయాలనేది ప్రధాని ఉద్దేశమని రమేష్ విమర్శించారు.

## కాంగ్రెస్‌కు నిధుల కొరత

ఆ ఖాతాల్లో ప్రజలు విరాళంగా ఇచ్చిన సొమ్ము ఉందని వెల్లడించారు.'అదంతా మీరు విరాళంగా ఇచ్చిన పార్టీ సొమ్ము. వారు దానిని ఫ్రీజ్ చేశారు. ఇప్పుడు ఖర్చు పెట్టడానికి డబ్బులేదు. వారు(భాజపా) మాత్రం ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన దాతల వివరాలు బయటపెట్టడానికి వెనకాడుతున్నారు' అని భాజపాపై ఖర్గే విమర్శలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలంతా కలిసికట్టుగా రావాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని కార్యకర్తలను కోరారు.రూ.100 కోట్ల ఆదాయపు పన్ను బకాయి వివాదంలో కాంగ్రెస్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఈ మొత్తం వసూలుకు ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసుపై స్టే విధించడానికి ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఐటీఏటీ) నిరాకరించింది. దానిలో జోక్యం చేసుకునేందుకు దిల్లీ హైకోర్టు కూడా అంగీకరించలేదు. ఈ క్రమంలోనే ఖర్గే స్పందన వచ్చింది.2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం.. పన్ను రికవరీ నిమిత్తం ఇటీవల పార్టీకి నోటీసులు జారీ చేసింది. ఆ మదింపు సంవత్సరానికి పార్టీ చెల్లించాల్సిన వాస్తవ పన్ను డిమాండ్ రూ.102 కోట్లు కాగా.. వడ్డీతో కలిపి అది రూ.135.6 కోట్లకు పెరిగింది. ఇందులో రూ.65.94 కోట్లను ఇటీవల ఐటీ అధికారులు రికవరీ చేసుకున్నారు. ఈ క్రమంలోనే తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నోటీసులపై స్టే విధించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్, ఆ తర్వాత దిల్లీ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.

## నేడు మల్జాజ్‌గిరిలో మోదీ రోడ్‌షో

చేరుకోనున్న ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నాగర్‌కర్నూల్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 12:45 వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన ముగించుకుని ఒంటి గంటకు నాగర్‌కర్నూల్ నుంచి హెలికాప్టర్‌లో కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు మోదీ తిరుగు ప్రయాణం కానున్నారు.ఈ నెల 18న మరోమారు ప్రధాని మోదీ రాష్ట్రానికి రానున్నారు. జగిత్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. ఈ నెల 5, 6 తేదీల్లోనూ ప్రధానమంత్రి తెలంగాణలో పర్యటించారు. అధికారిక కార్యక్రమాలతో పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అదిలాబాద్, సంగారెడ్డిలో నిర్వహించిన విజయ సంకల్ప సభల్లో మోదీ పాల్గొన్నారు. మళ్లీ రాష్ట్రంలో మూడు రోజుల పాటు ప్రధాని పర్యటన ఖరారైంది. ఒక్క నెలలోనే నరేంద్ర మోదీ ఐదు సార్లు తెలంగాణలో పర్యటిస్తుండటంతో కాషాయ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్, బల్వీందర్

చౌధరీ పేర్లను బయటపెట్టారు. ఈసీలుగా మాజీ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు మీడియాకు వెల్లడించారు. నూతన ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధిర్‌తో పాటు కేంద్రహోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధిర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది. తొలుత నాకు 212 పేర్లను పంపించారు సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారు. చివరకు పంజాబ్‌కు చెందిన సంధూ, కేరళకు చెందిన జ్ఞానేశ్‌ను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి. ఎంపిక కమిటీలో సీజేఐ సభ్యులుగా ఉండాలి' అని ఆయన పేర్కొన్నారు.గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘంలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఇదిలా ఉండగా.. 'కేంద్ర ఎన్నికల కమిషనర్' (సీఈసీ), 'ఎన్నికల కమిషనర్' (ఈసీ)ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని మినహాయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరపనుంది.

## లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రం కీలక నిర్ణయం

ధర దిల్లీలో రూ.87.62కాగా.. ముంబయిలో రూ.92.15; కోల్‌కతాలో రూ.90.76, చెన్నైలో 92.34చొప్పున ఉండనున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుతో ప్రధాని నరేంద్ర మోదీ తనకు ఎల్లప్పుడూ కోట్లాది భారతీయుల సంక్షేమం, సౌలభ్యమే లక్ష్యమని మరోసారి నిరూపించుకున్నారని కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ పురీ ట్వీట్ చేశారు.

## నేటినుంచి 'టిజి' అమలు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆర్టీసీ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు పొన్నం. ఎలాంటి భారం లేకుండా ఆర్టీసీ నడుస్తోందన్నారు. టీఎస్ ఆర్టీసిని బలోపేతం చేసి..త్వరలో ఉద్యోగ నియామకాలు చేపడతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## మహిళా దినోత్సవం పురస్కారాలను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి14(ఆర్ఎన్ఎ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 19 మంది మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పురస్కారాలను ప్రకటించింది. తానిపర్తి చికిత (ఆటలు), కుడుముల లోకేశ్వరి (ఆటలు), ముక్తేవి భారతి (సాహితి), దివనపల్లి వీణా వాణి, ఎస్ జబీన్ (లిటరేచర్-ఉర్దు), బండ సరోజన (ఎడ్యుకేషన్-కరికులం), బిన కేశవరావు (హ్యాండి క్రాఫ్ట్), గుర్రాల సరోజ (సోషల్ సర్వీస్), జమీల నిషత్ (సోషల్ సర్వీస్), అరిపిన జయలక్ష్మి (స్పెషల్ కేటగిరి), దయ్యాల భాగ్య (డాన్స్-ఫిజికల్ ఛాలెంజ్), ప్రొఫెసర్ అరుణ భిక్షు (కూచిపుడి నృత్యం) అవార్డులకు ఎంపిక చేసింది.అలాగే.. సునీల ప్రకాశ్ (పేరిణి నృత్యం), బండి రాములమ్మ (బోనాల కోలాటం), గొరిగె నీల (బోనాల కోలాటం), మట్టది సరవ్వ (డప్పు కళాకారిణి), సీహెచ్ పుష్ప (ఏకచక్రపురం రైతు), లుఖ్మా కమ్యూనిటీ (సఫా ఎన్‌జీవో), శక్తి టీమ్ (దక్షిణ మధ్య రైల్వే వుమెన్ ఆర్‌పీఎఫ్) కు అవార్డులను ఎంపిక చేసింది.

## ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బయటపెట్టిన ఈసీ

- సుప్రీంకోర్టు ఆదేశాలతో అమలు

- వివరాలు రెండు భాగాలుగా వెబ్‌సైట్‌లో..




దిల్లీ (ప్రజా మంటలు): రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం బహిర్గతం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ సమర్పించిన డేటాను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌బీఐ నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల సమాచారాన్ని మార్చి 15లోగా వెబ్‌సైట్‌లో పెట్టాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం 763 పేజీలతో రెండు పార్టులుగా వెబ్‌సైట్ లో అప్‌లోడ్ చేసింది. ఎవరు ఎన్ని బాండ్లు ఎంత మొత్తానికి కొనుగోలు చేశారనే వివరాలు ఇందులో ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల వివరాల వెల్లడిలో పారదర్శకంగా ఉన్నట్లు ఈసీ తెలిపింది. పార్ట్-1లో ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన వారి వివరాలు; పార్ట్-2లో బాండ్లను ఎన్‌క్యాష్ చేసుకున్న పార్టీల వివరాలతో పాటు తేదీ, మొత్తాలకు సంబంధించిన డేటాను పొందుపరిచారు. బాండ్ల వివరాల కోసం ఈ కింది లింక్‌లపై క్లిక్ చేయండి.

## ఎంఎస్‌పీకి చట్టబద్ధత

### - శాశ్వత రుణమాఫీ కమిషన్ - 'కిసాన్ న్యాయ్' 5 గ్యారంటీలు

### - రైతులపై కాంగ్రెస్ హామీల వర్షం

దిల్లీ (ప్రజా మంటలు): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైతులపై కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపించింది. కిసాన్ న్యాయ్ పేరిట 5 గ్యారంటీలను ప్రకటించింది. దేశంలో పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలపై జీఎస్?టీ ఎత్తివేస్తామని వెల్లడించింది. రైతుల పంట బీమా సొమ్ము 30 రోజుల్లో నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఐదు కిసాన్ గ్యారెంటీలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అవి.. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత.. వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీ ఎత్తివేత..రైతుల కోసం శాశ్వత రుణమాఫీ కమిషన్..పంట బీమా సొమ్ము 30 రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ..రైతుల కోసం కొత్త ఎగుమతి, దిగుమతి విధానం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందిఅంతకుముందు బుధవారం మహిళలపై కాంగ్రెస్ పార్టీ హామీల జల్లు కురిపించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశంలోని పేద కుటుంబంలోని ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద రూ.లక్ష ఇస్తామని ప్రకటించింది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో 'నారీ న్యాయ్?' పేరిట మహిళలకు ఐదు గ్యారెంటీలను ప్రకటించింది హస్తం పార్టీ. అవేంటంటే?


## పుతిన్ వ్యాఖ్యలను అమెరికా వక్రీకరించింది

### - అవి అణు బెదిరింపులు కావు.. - స్పష్టం చేసిన క్రెమ్లిన్

మాస్కో (ప్రజా మంటలు): తమ దేశ ఉనికిని, సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలు చేపట్టినా అణు దాడికి వెనుకాడబోమని రష్యా అధ్యక్షుడు పుతిన్ నుంచి బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే.అయితే ఆయన మాటలను తప్పుగా అన్వయించారంటూ అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ పేర్కొంది. "పుతిన్ మాటలను ఉద్దేశపూర్వకంగా తప్పుగా అన్వయించారు. ఇంటర్వ్యూలో ఆయన అణ్వాయుధాలను ఉపయోగించడం గురించి ఎలాంటి బెదిరింపులు చేయలేదు. వాటి వినియోగానికి దారితీసే కారణాల గురించి మాత్రమే మాట్లాడారు" అంటూ అమెరికాపై విమర్శలు గుప్పించింది. మార్చి 15-17 మధ్య రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం పుతిన్ స్థానిక మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఆయన విజయంపై ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఆసక్తిగా చూస్తున్నాయి.అకారణంగా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలు ఉపయోగించాల్సిన అవసరం రష్యాకు లేదని ఈ ఇంటర్వ్యూలో పుతిన్ స్పష్టంచేశారు. "సాంకేతికంగా అణు యుద్ధానికి రష్యా సిద్ధంగా ఉంది. కానీ, అందుకు తొందరపడటం లేదు. మాకు కొన్ని విధివిధానాలున్నాయి. ఈ విషయం అమెరికాకు తెలుసు. ఒకవేళ ఉక్రెయిన్‌కు మద్దతుగా సైన్యాన్ని పంపితే.. యుద్ధంలో ఆ దేశం నేరుగా జోక్యం చేసుకున్నట్లే. దానికి తప్పకుండా బదులిస్తాం. రష్యా-అమెరికా మధ్య సంబంధాలను వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు చాలామంది నిపుణులు ఉన్నారు" అని వ్యాఖ్యానించారు.ఉక్రెయిన్‌తో చర్చలు జరిపేందుకు రష్యా సుముఖంగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. అయితే, ఆ చర్చలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా జరగాలన్నారు. ఒకవేళ అమెరికా అణు పరీక్షలు చేపడితే.. రష్యా కూడా వాటిని పరీక్షిస్తుందని పుతిన్ తెలిపారు.

## సీఏఏపై తగ్గేదిలేదు


- చట్టాన్ని వెనక్కు తీసుకునే అవకాశంలేదు
- స్పష్టం చేసిన కేంద్రం హోంమంత్రి అమిత్ షా
- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు
- విపక్షాల వాదనల్లో అర్థంలేదు
- 370 రద్దు సమయంలోనూ వారిది ఇదే వైఖరంటూ మండిపాటు



న్యూఢిల్లీ,మార్చి14 (ప్రజా మంటలు): సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

## నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

### ఎల్‌బి స్టేడియంలో భారీగా ఏర్పాట్లు



హైదరాబాద్,మార్చి14(ప్రజా మంటలు): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 15న తొలి శుక్రవారం నాడు నగరంలోని ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. నిర్వహణ ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులంతా పాల్గొంటారని షబ్బీర్ అలీ తెలిపారు. ఆహ్వానితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. స్టేడియంలో నమాజ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయాలు అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.





## స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా గణపతి ఆయుష్య హెూమం

### మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

హైదరాబాద్ మార్చ్ 14 (ప్రజామంటలు): హైదరాబాదులోని సుచిత్ర వద్ద ప్రపూర్ణ ఎన్క్లేవ్ లో గురువారం ద్యావన పెల్లి ఆనందం దంపతుల వివాహ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం కుటుంబ సభ్యులతో గణపతి హెూమము, ఆయుష్య హెూమము , నవగ్రహ సూక్తం లక్ష్మి, చండీ మూలమంత్రంతో మహా పూర్ణాహుతి నిర్వహించారు .దీనిలో భాగంగా తొలుత పుణ్యాహవాచనము, గణపతి పూజ, నవగ్రహ, చతుష్షష్టి యోగిని ,వాస్తు క్షేత్రపాలక ,సర్వతోభద్ర మండల ఆరాధన తోపాటు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. వైదిక క్రతువులు సిరిసిల్ల రామ శర్మ, ఎలమంచిలి చంద్రశేఖర్ శర్మ, రాజనాల వెంకటేశ్వర శర్మ, సంకె పెల్లి సుధాకర్ శర్మ తదితరులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ వైదిక ఆశీర్వచనం నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఋత్విక్ సన్మాన కార్యక్రమం జరిగింది.




## ధర్మపురి జడ్పీ హైస్కూల్, పాఠశాల దినోత్సవ వేడుకలు

ధర్మపురి మార్చ్ 14 (ప్రజామంటలు): ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా పాఠశాల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి శాసన సభ్యులు-ప్రభుత్వ విప్ అడ్లురీ లక్ష్మణ్ కుమార్, విశిష్ట అతిథులుగా ధర్మపురి మున్సిపల్ ఛైర్పర్సన్ సంగి సత్తెమ్మ, జెడ్పీటీసీ బత్తిని అరుణ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని బోర్ వెల్ వేయించడం జరిగిందని, బడికి సంబంధించి ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. పాఠశాల దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొలిచాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రావులపెల్లి శ్రీనివాస్, గుండి శంకర్, తూప్రాన్ పుష్పలత, సంజీవ్ కుమార్, చిలివేరి కవిత తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాల పాలైన దంపతులు

### పోయిన నగదు పర్సు అప్పగించి, ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది

మేడిపల్లి మార్చి 14 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా మేడిపల్లి గ్రామ శివారులో జగిత్యాల టిఆర్ నగర్ కి చెందిన దాసరి రవి అతని భార్య సమ్మక్క తో ద్విచక్ర వాహనం పై వెళుతుండగా వాహనం అదుపుతప్పి క్రింద పడడంతో తీవ్రగాయాలు కాగా స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బైక్ పై నుండి క్రింద పడ్డ రవి పరుసు పడిపోగా పరుసు వెతికి పర్స్ , పర్స్ లో ఉన్న 4,000 రూపాయలు రవి భార్య సమ్మక్క కు ఇచ్చి 108 సిబ్బంది సంధ్య, పైలట్ రాజశేఖర్ లు మానవత్వం చాటుకున్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఎల్కతుర్తి మార్చ్ 14 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలో 9.7 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రహదారులు భవనాల శాఖ నుండి 8 కోట్ల తో వల్బాపూర్ నుండి దండేపల్లి రోడ్డు వెడల్పు కి శంఖు స్థాపన.ఎల్కతుర్తి మండలంలోని 11 గ్రామాలకు మంజూరు అయిన 47 లక్షలతో 12 పనులకు శంకుస్థాపన.ఎల్కతుర్తి మండలంలో 63 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి. కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు ఎంపీపీ వైస్ ఎంపీపీ ఇతర శాఖల ఉన్నత అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... రాబోయే ఎండాకాలంలో తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాము. నియోజకవర్గంలో ఏ గ్రామంలో నీటి ఎద్దడి ఉన్న ఎక్కడ ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురండి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుకినే సంతాజి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, తంగళ్ళపల్లి రమేష్, పాక రమేష్, సుమన్ గౌడ్, శ్రీకాంత్, అంబాల స్వామి, కుర్ర ప్రకాష్ గౌడ్, బక్క రవి తదితరులు పాల్గొన్నారు.



### హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో

# మెగా వైద్య శిబిరం

### మల్లారం గ్రామంలో వృద్ధులకు ఉచిత వైద్యం, మందుల పంపిణీ

భీమదేవరపల్లి మార్చి 14 (ప్రజామంటలు): మండలంలోని మల్లారం గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం మల్లారంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వయోవృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని అన్నారు. ప్రతి నెల గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరము హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రటరీ పోచంపెల్లి రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నారగోని నరేందర్ గౌడ్ అధ్వర్యంలో జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, మాజీ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, బి. పవన్, జక్కోజు నరసింహ చారి, కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి సంపత్, బర్రె రమణారెడ్డి, గోపిగాని లింగయ్య, గుడెల్లి రవీందర్ రెడ్డి, రంగు రాజయ్య, రంగు రాజు పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 156 మందికి షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం కు కృతజ్ఞతలు తెలిపారు.





## మంత్రి పొన్నం ను సన్మానించిన రెడ్డి సంఘం నాయకులు

భీమదేవరపల్లి మార్చ్ 14 (ప్రజామంటలు): రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గురువారం మండలానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన ముఖ్యమంత్రి,మంత్రి వర్గానికి సహకరించిన పోన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఘనంగా రెడ్డి సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పాడి గణపతి రెడ్డి, విసం సురేందర్ రెడ్డి, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, తీగల మల్లారెడ్డి ,కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, చాడ సత్యనారాయణరెడ్డి, కొత్త వాసుదేవ రెడ్డి, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కడియం కావ్య కు శుభాకాంక్షలు తెలిపిన పిండి అనుదీప్

వేలేరు మార్క 14 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలోని రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరుపున మహిళ ఐనటువంట్టి కడియం కావ్యకి ఎంపీ టికెట్ కేటాయించినటువంటి మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నము. కడియం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక వర్గాలకు చేయూతనిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నటువంటి కావ్యకి టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నాము. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వేలేరు మండలంలోని యువత కీలక పాత్ర పోషించి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని తెలియజేస్తూ, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు వేలేరు మండల కడియం యువసేన తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.



## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఎంపీ నిధులు

భీమదేవరపల్లి మార్చ్ 14 (ప్రజామంటలు): మండలంలోని ముల్కనూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి దేవాలయం కోసం ఎంపీ బండి సంజయ్ ఎంపీ కోటా నిధుల నుండి 3 లక్షల రూపాయలు విడుదల చేశారు. అంతేకాకుండా ఈ నిధుల వినియోగం తర్వాత మరో రెండు లక్షల రూపాయలు నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి తో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ఎంపీ బండి సంజయ్ కు అయ్యప్పస్వామి కృప, కటాక్షాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి కాసగోని భగత్ సింగ్, దొంగల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, వంగ విజయ్ స్వామి, పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, ఊసకోయిల కిషన్, దొంగల రణధీర్, భూపతి రాజేంద్రప్రసాద్, చారి తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించడము లేదు

ధర్మపురి మార్చ్ 14 (ప్రజామంటలు): ధర్మపురి కర్నే అక్క పెల్లి కళ్యాణ మండపంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ముఖ్య క్రియాశీలక కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా నలమాసు వైకుంఠం, కస్తూరి రాజన్న, పోగుల గుండయ్య, కస్తూరి మురళి, రాయిళ్ల రవికుమార్, నారవేణి మూర్తి, తదితర సీనియర్లు పార్టీ క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీర్మానం చేసిన విషయాలు ఏవిధంగా ఉన్నాయి. రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు లేక రాయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి లేఖ రాశారు. ధర్మపురి టౌన్ మండల అధ్యక్షులను మార్చాలని లేఖలో పేర్కొన్నారు. పట్టణంలో ఉండే ఐదుగురు వ్యక్తులు పార్టీ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించక కార్యకర్తలతోటి భయపెడుతూ 'వీళ్లే పార్టీ లాగా పార్టీ అంటేనే వీళ్లది' అనే విధంగా వీరు ప్రవర్తిస్తూ పార్టీని నాశనం చేస్తున్నారు. ఇక్కడ పార్టీ మళ్లీ పురోగతిని చెందాలంటే నూతన వైభవం రావాలంటే జగిత్యాల జిల్లాలో పలుచోట్లా అధ్యక్షులను మార్చినంటూ ఇక్కడ కూడా మార్చగలరు.వీళ్ళ నాయకత్వం లో పార్టీ బలహీన పడ్డది కావున ఇక్కడ నూతన అధ్యక్షులను నియమించుకుంటూ ఈ కొందరిని వీళ్ల హెూదాను బట్టి వేరే పార్లమెంటుకు పంపాలని కోరుతున్నాము. ఈ జరగబోయే పార్లమెంటు ఎన్నికల కంటే ముందే సవరణ చేయగలరని మనవి అని తీర్మానించడం జరిగింది. లేఖలో ఈ కార్యక్రమంలో దివిటి శ్రీధర్,అప్పం మల్లేష్, సామల మధుకర్, కటకం చంద్రయ్య, ప్రణీత సురేష్, బాకీ రాకేష్, శ్రీధర్ మెరుగు, రాజశేఖర్, అయ్యోరు మల్లేష్, అయ్యోరు సత్యం, ఉమెల రాజకుమారి, జాజుల సాంబయ్య, ఆవునూరు మహేష్, మడువే సాయికుమార్, మధుకర్, తోగిటి సంతోష్, జాజాల శ్రవణ్, తోట శ్రీనివాస్, తిరుమందాస్ సత్యనారాయణ, పాకాల సాయికిరణ్, ఉయ్యాల నరేందర్, బుచ్చన్న, పాకాల గణేష్, ఇయ్యాల వెంకటేష్, గడ్డం శంకర్, ఏ. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



### హైదరాబాద్ లోని భారతీయ స్వయం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

రేగోడు మార్చ్ 14 (ప్రజామంటలు): హైదరాబాదులోని భారతీయ స్వయం సేవా ట్రస్ట్ వారు గురువారం రేగోడు మండలంలోని లింగంపల్లి గ్రామంలో మండలంలోని 400 మంది వికలాంగులకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం ఉప్పు సబ్బు కోల్గేట్ మంచి నూనె ప్యాకెట్ సరుకులు పంపిణీ చేశారు. ఒక్కో వికలాంగునికి సరుకులు అందజేయడం జరిగింది అన్నారు. మొత్తం 400 మంది వికలాంగుల అందజేసినట్లు భారతీయ స్వయం సేవ ట్రస్ట్ అధ్యక్షురాలు జయమెర్సి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగులకు తమ ట్రస్టు ద్వారా సేవ కార్యక్రమం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు జయమెర్సి, ట్రస్ట్ సభ్యులు సైమన్, సంపత్, రేగోడు మండల బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, మాజీ సర్పంచులు సుమంత, బాదనుపల్లి నర్సింలు, సుంకే రమేష్, రవీందర్, బి ఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, నాయకులు అమీదు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోలేని బీమా పథకాలు



ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

## సంగీత స్వరఝురి..మహదేవన్

### నేడు ఆయన జయంతి



చెన్నై, మార్చి14 (ప్రజామంటలు):

కె.వి.మహదేవన్ గారి పూర్తి పేరు కృష్ణన్‌కోయిల్ వెంకటాచలం భాగవతార్ మహాదేవన్ సుప్రసిద్ధ తెలుగు చలన చిత్ర సంగీత దర్శకుడు. మహదేవన్ గారు తమిళ, తెలుగు , మళయాళం మొదలైన బాషలలో సంగీత స్వరాలందించారు. మహాదేవన్ 1917లో మార్చి 14న తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో లక్ష్మీ అమ్మాళ్, వెంకటాచలం అయ్యర్ (భాగవతార్) లకు జన్మించాడు. తమిళ అయ్యర్ కుటుంబానికి చెందిన మహాదేవన్ తండ్రి వెంకటాచలం భాగవతార్ గోటు వాద్యంలో నిష్ణాతుడు. వాళ్ల కుటుంబమంతా సంగీతమయమే. మహాదేవన్ తాతగారు తిరువాన్కూరు సంస్థానంలో సంగీత విద్వాంసునిగా పని చేసేవారు. నాలుగేళ్ల ప్రాయంలోనే చిన్నారి మహాదేవన్ నాదస్వర వాద్యానికి ఆకర్షితుడై నాదస్వర విద్వాన్ రాజరత్నం పిళ్ళై దగ్గర శిష్యరికం చేశాడు. అలాగే బూదంపాడి అరుణాచల కవిరాయర్ వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకొన్నారు. 'తిరుమంగై ఆళ్వార్' అనే తమిళ సినిమాలో జూనియర్ ఆర్టిస్ట్ గా నటించే అవకాశం లభించింది. చిత్రసీమ పరిశ్రమకి అంతులేని సేవలందించారు. 1952లో ఓ మలయాళీ కుర్రవాడు పరిచయం అయ్యాడు. చాలా కొద్ది కాలంలోనే మహాదేవన్ మనసు గెలుచుకున్నాడు. అతన్ని తన సహాయకునిగా పెట్టుకున్నారు. ఆ కుర్రవాడే పుహళేంది. ఈయన చివరి వరకు మహాదేవన్ తోనే పనిచేశారు. 1958 వ సంవత్సరంలో ప్రతిభా సంస్థ నిర్మించిన దొంగలున్నారు జాగ్రత్త అను సినిమాకు తొలిసారిగా తెలుగులో స్వరాలు అందించారు. అదే సంవత్సరంలో విడుదలైన ముందడుగు సినిమాతో మహాదేవన్ ప్రతిభ బయటపడింది. మామ వారసులెవ్వరూ సినీ రంగంలోకి రాలేదు. తనలాగ తన పిల్లలు కష్టపడకూడదనుకున్నారాయన. మామకు 82 ఏళ్లు దాటాక 'సహస్ర చంద్రదర్శనం' వేడుక చేశారు. అధిక మాసాలతో కలిపి వెయ్యి పున్నమి చంద్రులను చూసిన వారికి ఈ వేడుక చేస్తారు. తన కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వేడుక జరుపుకున్నారు.19వ శతాబ్దంలొ వచ్చిన సినిమాలన్నింటికి సంగీతమందించారు. 2001లొ మహదేవన్ గారు కాలంచేసారు.

## మట్టి పరిమళాలుఅద్దిన కవి కందికొండ

### పాటల్లో అసామాన్య అక్షరాలు నిక్షిప్తం



వరంగల్,మార్చి14 (ప్రజామంటలు):

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పటి వరకు వచ్చిన పాటల రచయితల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో ప్రత్యేక శైలి ఉంటుంది. ఎవరికి వారు తమ రచలనతో అద్భుతాలు సృష్టించారు. తమ మట్టిపరిమళాలను వెదజల్లారు. అందులో ఎందరో ప్రజలకు తమదైన శైలిలో సాహిత్యాన్ని అందించి సినీ రంగానికి పరిమళాలు అద్దారు. పాటలేకుండా సినిమాను ఊహించడం కష్టం. అలాంటి సందర్భాల్లో కందికొండ యాదగిరి ఓ సామాన్య కుమ్మర కుటుంబంలో జన్మించి చిత్రసీమలో అద్భుతమైన పాటలు అందించడం..అవి కూడా బహుళ జనాదరణ పొందడం నిజంగా గర్వకారణం. అయితే అనూహ్యంగా చిన్న వయసులోనే అతను మరణించాడు. మార్చి 12న వర్ధంతి. ఎందుకనో నటులకు వచ్చిన గుర్తింపు, ఆర్థిక ప్రోత్సాహం కవులకు రావడం లేదు. అందుకు కందికొండ జీవితమే ఉదాహరణ. నిజానికి పాటల రచయితలు కూడా తమవంతుగా డిమాండ్ చేసే స్థాయి రావాలి. మహబూబాబాద్ జిల్లా నర్సంపేట మండలం నాగుర్లపల్లిలో సాంబయ్య-కొమురమ్మలకు జన్మించిన కందికొండ సినీ రంగంలొఓ తనకు కూడా ఓ పేజీ లిఖించుకుంటారని ఓవరు కూడా ఊహించి ఉండరు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ఉఱ్రూతలూగించిన కందికొండ సహజకవిగా గుర్తింపు పొందారు. తెలంగాణ పాటలు కూడా చాలా రాశారు. 'చిన్ని మాబతుకమ్మ, 'రేలారే రేలారే' 'కన్నేపల్లి జంగలిలో' మొలగునవెన్నో బతుకమ్మ, ఉగాది,సంక్రాంతి,బోనాల సంస్కృతి పాటలు రాశారు. తెలంగాణ ఉద్యమంలో పండుగల సమయంలో ఎక్కడ చూసినా, విన్నా కందికొండ పాటలే వినబడేవి. తెలంగాణ ప్రజలను చైతన్యం చేశారు.తెలంగాణ పదాలలో భాషకు సౌందర్యం తెచ్చారు. ప్రతి తెలంగాణ పౌరున్ని పాటలు కదిలించాయి. అలాగే బి.సిలపై, కుమ్మరోల్లపై పాటలు రాశారు. పి.జి పొలిటికల్ సైన్సుతోపాటు తెలుగు చదివడంతో పాటు... సినిమా పాటలపై పిహెచ్.డి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా పొందారు. కందికొండ పాటలు చూస్తే ఆయన గ్రామీణ నేపథ్యం ఎంతగా ప్రభావింత చేసిందే అర్థం చేసుకోవచ్చు. బాల్యంనుంచి కష్టపడి పైకి రావడంతో పాటుకుమ్మర కులంలో నిత్యం మట్టితో మమేకం కావడం వల్ల ఆయనకు సాహింతంలో బాగ చేయితిరిగింది. జానపద పాటలన్నీ అద్భుతాలే. సినిమా రంగంలో దర్శకుడు పూరీజగన్నాద్ 'ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం' లో మళ్లీ కూయవే గూవా మోగిన అందెలతో పాట రాసే అవకాశం ఇవ్వడంతో తర్వాత 1300లకు పైగా పాటలు రాశారు. దివంతగ సంగీతదర్శకుడు చక్రీ ప్రోత్సాహంతో పాటలు రాసారు. రజినీకాంత్, బాలకృష్ణ చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, మహేష్‌బాబు, రవితేజ లాంటి పెద్ద హీరోలకు పాటలు రాశారు. అల్లరి పిడుగు, ఆంధ్రవాలా, లింగ, దేశముదురు, ఆప్తుడు,ఒకరాధా ఇద్దరి కృష్ణుల పెళ్లి, చక్రం పోకిరి, దొంగ దొంగది, రణం, పొగరు, చిన్నోడు, స్టాలిన్, ఆదిలక్ష్మి మొదలగు ఎన్నో సినిమాల్లో రాశారు. 'మనసమ్మా నువుండేచోటు చెప్పమ్మా,' 'చూపులతో గుచ్చి గుచ్చి చంపకే', 'గలగలపారుతున్న గోదారిలా..' రామా రామా , మొ దలగునవి ఎన్నో పాటలు మారుమోగాయి. మట్టి మనిషి, మంచితనానికి మారుపేరు. సామాన్యంగా,నిరాడంబరంగా జీవించిన కందకొండ తన జీవితంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. వివక్షకు గురయ్యారు.

## సేవాభావమే లక్ష్యం కావాలి (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి14 (ప్రజామంటలు):

ప్రతి రోజూ తనకు సంబంధం లేని మనిషి క్షేమం కోరి హృదయపూర్వక ప్రార్థన చేసే వ్యక్తికి అదే ఆరోగ్యం, ఆనందం! వాటి కోసం అతడు ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. అలా ప్రార్థన చేస్తున్నప్పుడే, శరీరంలో మార్పులు కలుగుతాయి. మనసులో చక్కటి భావ ప్రకంపనలు ఏర్పడి, ధ్యానంగా మారి, రోగాల్ని దూరం చేస్తాయి. ఇది యోగుల బోధ. సర్వుల హితం కోరడంలో ప్రేమ ఇమిడి ఉంటుంది. ఎవరి కోసం వారే ఉంటే, ఆ జీవితం నిష్ఫలం. దానికి ప్రాముఖ్యం, అర్థం ఉండవు. మనిషి జీవితం ఏ క్షణం నుంచి ఇంకొకరి కోసం సాగుతుందో, ఆ క్షణం నుంచే సేవాభావం వెలుగొందుతుంది. సేవ కేవలం హృదయానికి సంబంధించినదై ఉండాలి. దాన్ని ఆలోచనలు, మాటలు అనుసరించాలి. ఆలోచనను హృదయం ఎప్పుడూ మంచి దారిలోనే నడిపిస్తుంది. హృదయం ఒక దిక్సూచి. ప్రేమకు అది కేంద్రస్థానం. సేవ, ప్రేమల్ని మనిషి కళలుగా నేర్చుకోవాలి. అదే సమగ్ర జీవిత కళ. అహంకారాన్ని విడనాడాలి. ఉపనిషత్తులకు ప్రాధాన్యాల పట్టిక ఉంది. అందులో అన్నింటికన్నా ముందు ఉండేది మానవత్వమే.సకల జీవరాశులూ చల్లగా ఉండాలన్న భావన పెరిగేకొద్దీ, మనిషి అసలైన ఆనందానికి అర్థం తెలుసుకుంటాడు. అటువంటి నామస్మరణ ఉన్న చోట, మంచి వెల్లివిరుస్తుంది. అప్పుడే రుషులు సంతోషిస్తారని, దేవతలు



## కొడుకు రాజకీయ ఎదుగుదలే లక్ష్యం

### అమిత్ ప్రత్యక్ష రాజకీయాల కోసం గుత్తా ఎత్తులు

నల్గొండ,మార్చి14 (ప్రజామంటలు):

జిల్లాలో సీనియర్ బిఆర్ఎస్ నేత,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరోమారు వార్తల్లో నిలిచారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న ఆయన రాష్ట్ర రాజకీయాల్లో తన కుమారుడు అమిత్ ఎదుగుదలను చూసి ఆనందించాలని భావిస్తున్నారు. అందుకోసం ఎంపిగా నిలబెట్టే క్రమంలో రాజకీయ ఎత్తులు వేస్తున్నారు. ఇంతకాలం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న గుత్తా ..ఇప్పుడు సైలెంట్‌గా ఉన్నారు. మండలి ఛైర్మన్ అన్నది అత్యున్నతపదవే అయినా రాజకీయంగా పెద్దగా ముందుకు సాగే ఛాన్స్ ఉండదు. మండలి చైర్మన్ కావడంతో జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పే స్థానం ఉండదు. దీనికితోడు గుత్తా సుఖేందర్ రెడ్డికి సొంత జిల్లాలోనే కొందరు పొగ పెడుతున్నారని ప్రచారం ఉంది.మండలి చైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చినా...తన కొడుకును ఎంపిగా చూడాలన్న కోరికతో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తనయుడు ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. భువనగరి ఎంపి స్థానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి వివాద రహితుడిగా మృదు స్వభావి గా పేరుంది. వార్డు సభ్యుడిగా రాజకీయ అరంగ్రేటం చేసిన గుత్తా టీడీపీ నుంచి 1999లో నల్గొండ ఎంపీగా గెలిచి పార్లమెంట్లో అడుగు పెట్టారు. రాజకీయ సమీకరణాల్లో భాగంగా 2009లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా రెండోసారి విజయం సాధించారు. తిరిగి 2014లో వరుసగా మూడోసారి కాంగ్రెస్ ఎంపీగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. మారిన రాజకీయ సమీకరణాలతో తన అనుచరులతో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర స్థాయిలో సీఎం కేసీఆర్ ఏర్పాటుచేసిన రైతు సమన్వయ సమితి తొలి చైర్మన్ గా వ్యవహరించాడు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా నామినేట్ అయిన గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి రెండో ఛైర్మెన్ గా 21 నెలలపాటు వ్యవహరించారు. ఆ పదవి నుంచి గుత్తా దిగిపోయిన నాటి నుంచి ఖాళీగానే ఉంది. తిరిగి రెండోసారి 2021 నవంబర్ లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక య్యారు. అయితే కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నప్పటి నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాబినెట్ లో బెర్త్ ఆశించారు. ఎప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ఇష్టపడే సుఖేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరిన తొలినాళ్లలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా ప్రభుత్వం నియమించింది. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక 2019 సెప్టెంబర్ 11 నుంచి గతేడాది జూన్ 3వరకు మండలి చైర్మన్ గా పనిచేశారు. మరో మారు చైర్మన్ పదవి దక్కడంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారనే భావించాలి. అయితే గతంలో గుత్తా శాసనమండలి చైర్మన్ అయినప్పటికీ ప్రజలతో, పార్టీ కేడర్ తో సత్సంబందాలు కొనసాగించారు. నాగార్జునసాగర్ ఉపఎన్నిక, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గుత్తా తెరవెనక పాత్ర పోషించారు. మండలి చైర్మన్ పదవిలో గుత్తా ఎన్నాళ్లు కొనసాగుతారనే విషయం పక్కన పెడితే భవిష్యత్తులో తన కుమారుడి రాజకీయ ఎదుగుదల కోసం ఆయన తాపత్రయ పడుతున్నారు. కొడుకును ఎంపిగా చేస్తే ఇక తనకు తిరుగుండదని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో టిక్కెట్ లభిస్తే గుత్తా కూడా ఫ్లేట్ ఫిరాయిస్తారని ప్రచారం ఉంది. అయితే అమిత్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తుందా అన్నది చూడాలి.



## రచయితలకు, కవులకు ఆహ్వానం

**కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన "నేటి కథ" శీర్షిక మళ్ళీ ప్రారంభిస్తున్నాం. అలాగే కవితలను కూడా వారంలో ఒక రోజు ప్రచురించనున్నాం. మీ రచనలను, సామాజిక స్పృహతో, నేటి తరానికి మన సంస్కృతి, వారసత్వాన్ని అందించే కథలకు, కవితలను ఆహ్వానిస్తున్నాం. మీ కాలానికి పదను పెట్టి, సమాజాన్ని తీర్చిదిద్దే రచనలను సృష్టించాలని, తార్కిక, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విధంగా, సామాజిక అంశాలను కథావస్తువుగా తీసుకొని రచనలు చేయాలని మా విజ్ఞప్తి. మీ రచనలను ఈ కింది ఈ మెయిల్ కు పంపండి. మీ రచనతో పాటు హామీని, మీ పూర్తి చిరునామాను, ఫోటో ను కూడా జతచేయడం మరవకండి. మీ రచనలను వర్డ్ డాక్యుమెంట్, పేజ్ మేకర్ 7.0 ఓపెన్ ఫైల్ గా మాత్రమే పంపండి. కథలను 400- 500 ల పదాలకు పరిమితం చేస్తే బాగుంటుంది.**

**ఇక మీదే ఆలస్యం ..**

Email : mantalukathalu@gamil. Com

**ఎడిటర్.**

## ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్

### - ఈ విషయమై పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలం?

### - పిల్ కొట్టిసిన ఏపీ హైకోర్టు



విజయవాడ మార్చి14 (ప్రజామంటలు):

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హైదరాబాద్ ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచేలా చట్టం తీసుకురావాల్సిందిగా కేంద్ర హెూం శాఖను ఆదేశించాలని దాఖలైన పిల్ ను హై కోర్టు కొట్టివేసింది. ఉమ్మడి రాజధానిపై పార్లమెంట్ ను ఎలా ఆదేశించగలమని హై కోర్టు ప్రశ్నించింది. తమకు కూడా కొన్ని పరిమితులుంటాయని, రాజధాని అంశంపై ఆదేశాలు ఇవ్వడం పిల్ వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్ రావుతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ విభజన చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం.. రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు, కంపెనీలు, కార్పొరేషన్ల విభజన ప్రక్రియ పూర్తి కాలేదని.. హైదరాబాద్ ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రజాసంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్ కుమార్ హైకోర్టులో వేసిన పిల్ బుధవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించి.. ఈ ఏడాది జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తవుతాయని, అప్పులు, ఆస్తుల విభజన పూర్తయ్యేవరకూ మరో పదేళ్లు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ఉంచాలన్నారు. ఇదంతా విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై చట్టం చేసేలా పార్లమెంట్ ను ఆదేశించలేమని పేర్కొంటూ.. పిటిషన్ ను కొట్టివేసింది.

# ఆరె కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర నాయకులు, చిట్టంపల్లి శివాజీ

## సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్





ఎల్కతుర్తి మార్చ్ 14 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు చింట్ట%శీ% పల్లి శివాజి, జెండా రాజేశ్వరరావు, దిగంబర రావు, ముర్త్తాల చందర్రావు, పల్లెరావు మనోహర్ రావు అంజన్ రావు మొదలగువారు మండల కేంద్రానికి వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి రవాణ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఆరోల్ల బిసి డి (34) కులస్తులకు రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆరోల్ల గా పిలువబడే సుమారు 12వ శతాబ్దములో మహారాష్ట్ర నుండి ప్రాంతానికి వలస రాగా చరిత్రలను కలిగి ఉన్న ఆరే సంఘం నాయకులను చత్రపతి శివాజీ వారసులం అనే పిలవ వాడే మేము వ్యవసాయ కూలీలుగా జీవిస్తూ నేడు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాల జాబితాలో బిసి డీ 34లో కొనసాగుతూ విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడి పోయినామని జీవనశైలిలో మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం మాకు తెలంగాణ రాష్ట్రంలో ఆరె కులం నుండి నేటికీ కేంద్ర పాలిత ప్రాంత శాఖలో ఉద్యోగాలకు ఎన్నిక కాలేకపోతున్నామని రాష్ట్ర క్యాడర్లో ఉన్నత పదవులకు ఎన్నిక కాలేక ఇబ్బందుల పాల అవుతున్నామని తెలియజేస్తూ ఆరె కులస్తులము అయిన మేము సామాజిక విద్య రాజకీయ ఆర్థిక వ్యాపారంలో రంగాలలో అభివృద్ధి చెందలేక సమాజంలో ఇతర వర్గాలతో సమానమైన జీవన విధానం కొనసాగిస్తూ ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించి తెలంగాణ రాష్ట్ర ములో ఆరెకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తమ బాధ్యతగా తీసుకొని ఆరె కులాస్తులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు వినతి ప త్రం అందించారు ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆరె కులస్తులు వెనుకబడి ఉండడం వాస్తవేమని బీసీ జాబితాలో ఉన్నప్పటికీ ఉప కులాలు ఉండడం వల్ల ఆరె కులస్తులకు న్యాయం చేయలేక పోతున్నామని అన్నారు. ఈ విషయంపై మంత్రివర్యులు సానుకూలంగా స్పందించినట్లు ఆరె కుల సంఘం నాయకులు చిట్ట%శీ%పల్లి శివాజీ జెండా రాజేశ్వరరావు అంజన్ రావు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, ఆరే సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు




రాయికల్ మార్చ్ 14 (ప్రజామంటలు): మండలంలోని భూపతిపూర్ గ్రామంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వేములవాడ ప్రధాన అర్చకులు గిరిదరాచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం, రథోత్సవం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపిపి యచమనెని మహేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, ఉప సర్పంచ్ అన్నవేని వేణు, ఆలయ చైర్మన్ సంకొజి మహేష్, ఆలయ అర్చకులు కాకుస్థం వెంకట కృష్ణ, వెంకట రమణ, ఆలయ కమిటీ, గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల 28వ వార్డు, చింతకుంటలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమం



జగిత్యాల మార్చ్ 14 (ప్రజామంటలు): పట్టణంలోని 28 వార్డులోని చింతకుంటవాడలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీమతి. ఏం. వీరలక్ష్మి, సి.డి.పి.ఒ. మాట్లాడుతూ " పోషన్ భీ %--% పడాయి భీ" నినాదంతో ఈ సంవత్సరం మార్చి 9 నుండి 23 వరకు పోషణ్ పఖ్వాడ కార్యక్రమములు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రములో అందిస్తున్న బాల్య సంరక్షణ మరియు పూర్వ ప్రాథమిక విద్య మరియు పోషకహారం గురించి వివరించారు. ప్రతి రోజు మిల్లెట్స్ తీసుకొనటం వలన రక్తహీనత, ఐరన్, విటమిన్స్ లోపం ఏర్పడకుండా ఉంటామని మరియు మిల్లెట్స్ లోని రకాలు మరియు వాటిని తీసుకొనటంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పాఠశాలలోని పిల్లలకు, కిశోర బాలికలకు మరియు తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ . మేక పద్మావతి పాల్గొని గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రసాన చేసారు. అంగన్వాడీ కేంద్రములలో ఫ్రీ స్కూల్ విద్య, పోషకాహారం సక్రమంగా అందించాలని మరియు అంగన్వాడీ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైసర్ జి.జానకి, పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ , అంగన్వాడి టీచర్లు జ్యోతి, ఇంద్రజ, లక్ష్మి, అరుణ, శ్రీలత మరియు పాఠశాలలోని పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పద్మశాలి సేవ సంఘము సభ్యులు

బుగ్గారం మార్చ్ 14 (ప్రజామంటలు): మండల కేంద్రంలో మండల పద్మశాలి సేవ సంఘము అధ్యక్షులు బండారి మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్రపటానికి సంఘ సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పాల్గొన్నారు. వారితో పాటు మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, కొడిమ్యాల రాజన్న, సిగిరి అంజిత్, జంగ శ్రీనివాస్, నగునూరి పెద్ద రామగౌడ్,పద్మశాలి సంఘ నాయకులు బుధరాపు పరమేశ్వర్, మామిడాల శ్రీనివాస్, చెటపెల్లి బక్కన్న, ఇట్టా లక్ష్మి నారాయణ, రాజేశం, దూస మహేష్, రాజశేఖర్, ఇస్తారి, చెటపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సి.ఐ. నవీన్ ను కలిసిన ఎ.బి.వి.పి. మెట్ పల్లి నగర శాఖ

మెట్ పల్లి మార్చి 14 (ప్రజామంటలు): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బదిలీ పై వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారికీ చంద్రశేఖర్ ఆజాద్ జీవిత చరిత్ర అనే పుస్తకాన్ని అందజేసి స్వాగతం తెలియజేసిన ఏబీవీపీ మెట్ పల్లి నగర శాఖ బృందం. అలాగే మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువత పై దృష్టి పెట్టాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, సంయుక్త కార్యదర్శిలు అభివెంకట్, మారుతి, కార్యకర్తలు జయంత్, జావేద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# డీడీఎన్ అర్చకులు సమస్యలు వెంటనే పరిష్కరించాలి



కోరుట్ల మార్చ్ 14 (ప్రజామంటలు): ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం జగిత్యాల జిల్లా సమావేశం గురువారం నాడు స్థానిక కోదండ రామాలయంలో జిల్లా డీడీఎన్ అర్చక సెలక్షన్ మరియు త్రీ మెన్ కమిటీ సభ్యులు ఎటూరి ఆంజనేయ చారీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నూతనంగా ఎంపికైన 45 మంది అర్చకులు హాజరైనారని దీనిలో కొత్తగా నియామకం అయిన కొంతమంది అర్చకులకు వేతనాలు ఇంతవరకు జమ కాలేదు కావున త్వరగా దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి రాని వారందరికీ గౌరవ భృతి అందజేయాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో త్వరలో వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుణగరి వెంకటాద్రి స్వామి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఓరుగంటి మాధవాచార్యులు, పులికాంత శరత్ కుమార్, నారంభట్ల రామన్ శర్మ, ఉష కోల రవీందర్, దుగ్యాల రాజశేఖర్, పులికాంత ప్రమోద్ కుమార్, బోనాల గంగయ్య సింహాచలం నరేందర్ రామారావు పేట సాయికిరణ్ పలువురు అర్చకులు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు పెన్స్, ఎగ్జామ్ ప్యాడ్స్

## పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి మార్చ్ 14 (ప్రజామంటలు): హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో తను గతంలో చదువుకున్న పూర్వ విద్యార్థిగా జీలుగుల పాఠశాలలోనీ విద్యార్థులకు రేపటినుండి జరగబోయే బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఎగ్జామ్ జరుగుతున్న క్రమమున పాఠశాల విద్యార్థులకు పెన్స్ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు గ్రామం యొక్క రూపు రేఖలు మార్చడం కోసము తన వంతుగా కృషి చేస్తానని జిలుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు కష్టపడి ఉన్న సమయాన్ని వినియోగించుకొని 10వ తరగతి పరీక్షల్లో 10/10 జిపిఏ మార్కులు తీసుకువచ్చి గ్రామానికి తల్లిదండ్రుల యొక్క పేరును ఎల్కతుర్తి మండలంలోనే మొదటి స్థానం గా నిలబెట్టాలని జిపిఏ 10/10 మార్కులు సాధించే విద్యార్థులకు ఉన్నతమైన చదువుల కోసము తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిలుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. రవీందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పైప్లైన్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

వేలేరు మార్చ్ 14 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రము పోచమ్మ కాలనీలో కలెక్టర్ స్పెషల్ గ్రాంట్ 4 లక్షల రూపాయలతో పైపులైను కోసం సింగపురం ఇందిరక్క సాంక్షన్ ఇప్పించడం జరిగింది. ఎండకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పైపులైన్ సాంక్షన్ చేసినందుకు పోచమ్మ కాలని ప్రజలు ఇందిరక్క కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన వాటర్ పైప్ లైన్ అభివృద్ధి కార్యcకమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అద్యక్షులు కత్తి సంపత్, గ్రామ శాఖ అద్యక్షులు కారం శ్రీనువాస్ రెడ్డి, జిల్లా నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, మాజీ ఉపసర్పంచ్ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సద్దాం హుస్సేన్ మాజీ ఎంపీపీ బుచ్చి రెడ్డి మాజీcగామశాఖ అద్యక్షులు జుcరు సంపత్ గ్రామ యూత్ కాంcగెస్ అద్యక్షులు ఇట్టబోయిన భరత్,ఉపాధ్యక్షులు అక్కలcపశాంత్, రణధీర్ రెడ్డి, మహేందర్ సూcతపు కొంరయ్య, శ్రీకాంత్, పాష టెంకాయలు సమర్పించి ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... వేలేరు మండల%శీ% గామం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని, వీలైనంత త్వరలో అనేక రంగాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యcకమంలో కాలని వాసులు కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, తదితరులు, పెద్ద ఎత్తున సలీం మాలిక్ సోషల్ మీడియా ఇంచార్జ్ వేలేరు మండలం పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం ప్రథమ కర్తవ్యం

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్





ధర్మపురి మార్చ్ 14 (ప్రజామంటలు): నియోజక వర్గంలో నిర్లక్ష్యానికి గురై అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం తమ ప్రథమ కర్తవ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం గాదెపెల్లి శివారులో గతంలో నిరుపేదలకు పంపిణీ చేసి, హద్దులు సరిగా గుర్తించని పేదల భూముల హద్దు పత్రాల అందజేతను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... తాము ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పేదల భూములకు సంబంధించి హద్దు పత్రాలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2014 లో ధర్మపురి మండలం గాదెపెల్లి శివారులోని ప్రభుత్వ భూమిని 100 మంది నిరుపేదలకు పంపిణీ చేయగా అట్టి భూమికి సంబంధించిన హద్దులు మోఖా మీద చూపించక పోవడంతో అక్కడి పేద ప్రజలు అట్టి భూమిని సాగు చేసుకోక చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, తాను ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అట్టి భూములకు సంబంధించి హద్దు పత్రాలను ఈ రోజు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, పత్రాలను అందుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నా మన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఈ సమస్య తమ దృష్టికి వచ్చిందని, ఎన్నికల్లో గెలిచిన అనంతరం అట్టి 100 మంది లబ్ధదారులకు హద్దు పత్రాలను పంపిణీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో గెలిచిన అనంతరం భూములకు సంబంధించిన అర్హులైన 84 మందికి హద్దు పత్రాలను అందజేశామని, మిగిలిన వారికి సంబంధించి కోర్టులో ఉండటం వల్ల వారివి కాస్త ఆలస్యం జరుగుతున్నదని, వారికి సైతం హద్దు పత్రాలను త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన భూములకు సంబంధించిన హద్దులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అయినారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలలో భాగంగా 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పెంపు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, సర్పంచ్ లు, అధికారులు, సిబ్బంది,నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ డెస్కులతో కూడిన స్కూల్ బ్యాగుల పంపిణీ






ఇబ్రహీంపట్నం మార్చ్ 14 (ప్రజామంటలు): మండలంలోని వర్షకొండ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల మరియు ఎస్సీ కాలనీలోనీ ప్రాథమిక పాఠశాలలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారి ప్రత్యేక చొరవతో ఓఎన్ జిసి ద్వారా సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఐఐటి కాన్పూర్ వారిచే అభివృద్ధి చేయబడ్డ ఎడ్యుకేషనల్ డెస్కులతో కూడిన స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. మండలం లోని అన్ని ఎంపీపీ స్కూల్ లలో ఈ స్కూల్ బ్యాగ్ ల పంపిణి ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి అన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ స్కూల్ లను మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి చేసారని ముందు ముందు కూడా ప్రతి స్కూళ్ల లో అన్ని రకాల వసతుల కల్పన కోసం కృషి చేస్తాం అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి,శక్తి కేంద్రం ఇంచార్జి దగ్గుల అశోక్, బీజేపీ సీనియర్ నాయకులు చెక్కిల్ల దశరథ్ గౌడ్, డా. వేముల శ్రీహరి,సాయిత్రిలోచన్ గౌడ్, ఎర్రవోయిన అశోక్, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీకాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యమునికి భరణీ నక్షత్ర పూజలు

## రామ కిష్టయ్యా సంగన భట్ల



ధర్మపురి మార్చ్ 14 (ప్రజామంటలు): ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో గురువారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రంలోని యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపురూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవిస్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సందర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్ట కాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురు వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతావని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాది కాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, రెనవేషన్ కమిటి సభ్యులు , అర్చకులు ప్రదీప్ కుమార్ , వొద్దిపర్తి కళ్యాణ్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అకాల మృత్యు బాధ రాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్ర నామములతో ఆయుష్య సూక్త యుక్త పూజలను నిర్వహించారు.

## నిజామాబాద్ జిల్లా రుద్రూర్ ఏటీఎం ధ్వంసం, రూ. 25 లక్షల చోరీ

### నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సమీపంలో జరిగిన ఘటన




రుద్రూర్ మార్చ్ 14 (ప్రజామంటలు): నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన రోడ్డు పక్కన గల ఎస్బిఐ ఏటీఎం ధ్వంసం చేసి గుర్తుతెలియని దొంగలు 25 లక్షల నగదుకు చోరీకి పాల్పడ్డారు., ఎప్పుడు సందడిగా ఉండే బస్టాండ్ సమీపంలోని ఈ ఏటీఎం ధ్వంసం జిల్లాలో కలకాలం సృష్టచింది. పెద్ద ఎత్తున నగదును ఎత్తుకుపోవడం పట్ల పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. 24 గంటలు పోలీస్ యంత్రాంగం ఆ మార్గంలో రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహిస్తుంటారు, పెట్రోల్ వచ్చిన పోలీసుల తర్వాత నిన్న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎస్బిఐ ఎటిఎం ధ్వంసం చేసి 25 లక్షల రూపాయల నగదును ఎత్తుకుపోయారు. ఘటన స్థలాన్ని ఏసిపి శ్రీనివాస్ పరిశీలించారు.

## వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను కలిసిన జడ్పిటిసి చాడ సరిత



వేలేరు మార్చ్ 14 (ప్రజామంటలు): వరంగల్ పార్లమెంటు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన డాక్టర్ కడియం కావ్య ను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన వేలేరు మండల జడ్పీటీసీ చాడ సరిత-విజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరిగే నరసింగా రావు, వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్, మాజి సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఎంపీటీసీ బాలే వెంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ మెంబర్, మొహమ్మద్ జానీ, మండల హనుమకొండ రాజు ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రతినిధులు పాల్గొన్నారు.



### ఆదిలాబాద్ జిల్లాలో

# అమానుషం

### పొదల్లో మగ శిశువు

### మానవత్వం మంటగలిపే ఘటన

ఆదిలాబాద్ మార్చ్ 14 (ప్రజామంటలు): భీంపూర్ మండలంలోని నిపాని గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ఓ మగశిశువును పొదల్లో పడేసి వెళ్లారు. ఈరోజు తెల్లవారుజామున అటుగా వెళ్లిన కొందరు గ్రామస్థులు, శిశువు ఏడుపు శబ్దాన్ని విని, వెంటనే పొదల్లో నుంచి శిశువును బయటకు తీసి, స్నానం చేయించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీనికి సంబందించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు

జగిత్యాల మార్చ్ 14 (ప్రజామంటలు): రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్థానిక జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులకి శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ రాంబాబు మాట్లాడుతూ అన్ని అంశాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సెక్టోరల్ అధికారులు ఈవీఎంలు వివిధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడుతూ వల్నారేబిలిటీ మ్యాపింగ్, సెక్టార్ మ్యాపింగ్ కనీస వసతులను గురించి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందించాలని పేర్కొన్నారు. జగిత్యాల అసెంబ్లీ కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారి పులి మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటుగా అందరి అధికారులతో కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా పోలింగ్ స్టేషన్లకు అవసరమైన వసతులు, రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వనరులను గురించిన పూర్తి నివేదికను అందించాలని పేర్కొన్నారు. కోరుట్ల రిటర్నింగ్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.... ప్రతి చిన్న అంశం కూడా వదిలిపెట్టకుండా ఎన్నికల ప్రవర్తన నియమాల్ని అనుసరించి అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. తదనంతరం రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ సెక్టోరల్ ఆఫీసర్స్ రిటర్నింగ్ అధికారులకు క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రక్రియకు అందరికి కూడా ఒక రిప్లిక లాంటి వారు కాబట్టి నియామకం కాబడినప్పటినుండి ఎన్నికల ప్రక్రియ ముగిసి కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు ఉంటుంది అని, జోనల్ మెజిస్ట్రేరియల్ పవర్ కలిగిన అధికారిగా అన్ని రకాల అంశాలలో పూర్ణమైన విజ్ఞానాన్ని కలిగి ఉండాలని పోలింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహించారో అదే విధంగా పార్లమెంట్ ఎన్నికలలో కూడా పూర్ణమైన పరిజ్ఞానంతో విధులు నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇలాంటి మిస్టేక్ లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రిటర్నింగ్ అధికారులకు అందించే వివిధ రకాల డాక్యుమెంట్స్ సరైన సమయంలో అందించాలని శిక్షణను అందించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వ్యవహరించారు.






## లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు వచ్చేసిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



జగిత్యాల మార్చ్ 14 (ప్రజామంటలు): రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా సి ఐ ఎస్ ఎఫ్ కంపెనీ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లా కి రావడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర బలగాల అధికారులు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... రాబోయే లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం సాయుధ బలగాలు ను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, స్ట్రాంగ్ రూమ్, మరియు మరియు కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల విజయవంతం చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పరంగా మరియు సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు, చెక్ పోస్ట్ లు, జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితుల గురించి సిఐఎస్ఎఫ్ అధికారులకు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ భీమ్ రావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ సచిన్ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో చిగురుమామిడి మండలానికి పెద్దపీట

### బీజేపీ మండల అధ్యక్షులు, పైడిపల్లి శ్రీనివాస్



చిగురుమామిడి మార్చ్ 14 (ప్రజామంటలు): కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రపోజల్ మేరకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వివిధ అభివృద్ధి పనులు చేయ డానికి నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా చిగురుమామిడి మండలనికి 60 లక్షల రూపాయల సీసీ రోడ్స్ మంజూరు చేయడం జరిగిందని మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చిగురుమామిడి మండలానికి అభివృద్ధిలో ఎప్పుడు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. ఇప్పుడు నడుస్తున్న ఇందుర్తి - వయా కొండాపూర్ హుస్నాబాద్, ఇందుర్తి - గాగిరెడ్డిపల్లి వరకు డబల్ రోడ్ల నిర్మాణానికి 39 కోట్ల రూపాయలు ఇవ్వడం తో పాటు గత సం. సీసీ రోడ్లకు ఒక కోటి ఇరవై లక్షలు రులు ఇవ్వడం జరిగింది.కావున చిగురుమామిడి మండల ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కి అండగా ఉండాలని వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## చీఫ్ విప్ లక్ష్మణ్ కుమార్ కు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కార్య నిర్వహణ అధికారి



ధర్మపురి మార్చ్ 14 (ప్రజామంటలు): తేది 20-03-2024 నుండి 01-04-2024 వరకు జరుగు బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసినదిగా కోరుతూ గురువారం ధర్మపురి లోని తమ నివాసంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఆహ్వానపత్రిక తో పాటు శేష వస్త్ర ప్రసాదం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రక్తదాతలు అజయ్ చారి, మధుకర్ ఆపదలో ఎవరున్నా మేమున్నాం అంటున్న జగిత్యాల చింత సుదీర్ తన తోటి డోనర్స్ తో ఎంతో మందికి రక్తదానం



జగిత్యాల మార్చ్ 14 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా సివిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంధ్య రాణి చిలుకవాడ జగిత్యాల కు చెందిన పెషేట్ కి అత్యవసరంగా ' ఓ' పాజిటివ్ రక్తదాత కావాలని ఎంసిహెచ్ స్టాఫ్ చందు తెలపడంతో వెంటనే తన తోటి డోనర్స్ అయినా అజయ్ చారి జగిత్యాల దావన్ పెల్లి మధుకర్, నేరెళ్ల తన అమూల్యమైన 'ఓ' పాజిటివ్ రక్తాన్ని దానం చేసి సంధ్యరాణి ప్రాణాలను కాపాడటానికి సహాయ పడినందుకు చింత సుదీర్ తరపున జగిత్యాల సివిల్ బ్లడ్ బ్యాంక్ వారి తరపున సంధ్య రాణి కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంత హిమాలయాలలో

# నిశ్శబ్ద ఘర్జణ

## లడఖ్‌లో సోనమ్ వాంగ్‌చుకెన్ నిరాహారదీక్ష




-సిహెచ్ వి ప్రభాకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్

లడఖ్ యొక్క కఠినమైన భూభాగంలో, గంభీరమైన హిమాలయాలు ఎత్తుగా నిలబడి, గాలులు స్థితిస్థాపకత యొక్క కథలను గుసగుసలాడుతున్నాయి, ఒక ఒంటరి వ్యక్తి నిశ్శబ్ద నిరసనగా కూర్చున్నాడు, అతని శరీరం బలహీనంగా ఉంది, కానీ అతని సంకల్పం లొంగలేదు. ఈ ప్రాంతంలోని ప్రముఖ కార్యకర్త అయిన సోనమ్ వాంగ్‌చుకెన్ నిరాహారదీక్షను ప్రారంభించాడు, అతని తీరని అభ్యర్థన లోయల గుండా ప్రతిధ్వనిస్తుంది మరియు ఈ మారుమూల భూమిని తమ ఇల్లు అని పిలిచే వారి హృదయాలతో ప్రతిధ్వనిస్తుంది.

వాంగ్‌చుకెన్ నిరసన వెనుక కారణాలు లడఖ్ ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లలో లోతుగా పాతుకుపోయాయి. సంవత్సరాలుగా, ఈ ఉత్కంఠభరితమైన అందమైన ప్రాంతం పర్యావరణ క్షీణత నుండి సామాజిక-ఆర్థిక అసమానతల వరకు సమస్యలతో పోరాడుతోంది. అయితే, అధికారులు ఇటీవల తీసుకున్న నిర్ణయాలే వాంగ్‌చుకెన్‌ను ఈ తీవ్రమైన చర్య తీసుకునేలా చేసింది.

లడఖ్ ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా కాకుండా, ఈ ప్రాంత సంస్కృతి, జీవన విధానాల రక్షణ కొరకు రాజ్యాంగంలోని 6 వ షెడ్యూల్ లో చేర్చాలని, ప్రజాప్రతినిధుల పాలన ఉండే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయంలో కేంద్రం మాట తప్పిందని వీరి భావన. ఒకే అధికారి పాలన కాకుండా ప్రజా స్వామ్యయుత ప్రజలా పాలన కోరుకొంటున్నారు వీరు.

అతని నిరసన యొక్క గుండె వద్ద భూమి హక్కులు మరియు పర్యావరణ పరిరక్షణ యొక్క వివాదాస్పద అంశం ఉంది. పెళుసుగా ఉండే పర్యావరణ వ్యవస్థతో లడఖ్, తనిఖీ చేయని అభివృద్ధి మరియు ప్రబలమైన పర్యాటకం యొక్క భారాన్ని ఎదుర్కొంటోంది. అనేక మంది స్థానికులతో పాటు వాంగ్‌చుకెన్, పర్యాటకుల అపరిమితమైన ప్రవాహం మరియు భారీ-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు తమ భూమిని మరియు జీవన విధానాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తాయని భయపడుతున్నారు.
అంతేకాకుండా, వాంగ్‌చుకెన్ యొక్క నిరాహారదీక్ష, పాలన మరియు ప్రాతినిధ్య విషయాలలో లడఖ్ ప్రజలు ఎదుర్కొంటున్న నిర్లక్ష్యానికి పదునైన గుర్తుగా పనిచేస్తుంది. సాంస్కృతికంగా సంపన్నమైన మరియు పర్యావరణ సున్నిత ప్రాంతం అయినప్పటికీ, లడఖ్ తరచుగా అధికార




కారిడార్‌లలో పక్కకు తప్పుకుంటుంది, సుదూర రాజధానులలో వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా చాలా దూరంగా నిర్ణయాలు తీసుకుంటుంది.
తన ధిక్కార చర్య ద్వారా, వాంగ్‌చుకెన్ ఈ ముఖ్యమైన సమస్యలపై దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నిస్తాడు మరియు లడఖ్ భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే టేబుల్ వద్ద సీటును డిమాండ్ చేశాడు. అతని నిరాహారదీక్ష కేవలం వ్యక్తిగత త్యాగం కాదు, అతను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజల సామూహిక వేదన మరియు ఆకాంక్షలను సూచించే సంకేత సంజ్ఞ.

ప్రతికూల పరిస్థితులలో, వాంగ్‌చుకెన్ నిరసన, అహింసా ప్రతిఘటన యొక్క స్ఫూర్తిని కలిగి ఉంటుంది, ఇది చాలా కాలంగా న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడుతున్న ఉద్యమాల లక్షణం. శాంతియుత మార్గాల ద్వారా మార్పు తీసుకురావాలనే అతని దృఢ సంకల్పం అసాధారణ పరివర్తనలను ప్రభావితం చేసే సాధారణ వ్యక్తుల శక్తిని విశ్వసించే వారందరికీ ప్రేరణగా ఉపయోగపడుతుంది.

రోజులు గడుస్తున్న కొద్దీ మరియు వాంగ్‌చుకెన్ ఆరోగ్యం క్షీణిస్తున్న కొద్దీ, లడఖ్ ప్రజల మనోవేదనలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అట్టడుగు వర్గాలకు చెందిన వారి గొంతులను వినేందుకు మరియు అందరినీ కలుపుకొని మరింత సుస్థిరమైన భవిష్యత్తు కోసం పని చేయడానికి అధికార స్థానాల్లో ఉన్నవారికి ఇది మేల్కొలుపు పిలుపు.

అంతిమంగా, సోనమ్ వాంగ్‌చుకెన్ నిరాహారదీక్ష కేవలం ఒక వ్యక్తి యొక్క పోరాటానికి సంబంధించినది కాదు, బలీయమైన సవాళ్లను ఎదుర్కొంటూ తన గుర్తింపును, సంస్కృతిని మరియు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పోరాడుతున్న సంఘం యొక్క స్థితిస్థాపకతకు నిదర్శనం. ప్రపంచంలోని అత్యంత మారుమూల ప్రాంతాలలో కూడా, అన్యాయం యొక్క ప్రతిధ్వనిని నిశ్శబ్దం చేయలేమని, కలలు కనే వారి హృదయాలలో మంచి రేపటి కోసం తపన ప్రకాశవంతంగా మండుతుందని ఇది గుర్తుచేస్తుంది.

నిశ్శబ్ద ఘర్జణ లడఖ్‌లో సోనమ్ వాంగ్‌చుకెన్ నిరాహారదీక్ష
లడఖ్ యొక్క కఠినమైన భూభాగంలో, గంభీరమైన హిమాలయాలు ఎత్తుగా నిలబడి, గాలులు స్థితిస్థాపకత యొక్క కథలను గుసగుసలాడుతున్నాయి, ఒక ఒంటరి వ్యక్తి నిశ్శబ్ద నిరసనగా కూర్చున్నాడు, అతని శరీరం బలహీనంగా ఉంది, కానీ అతని సంకల్పం లొంగలేదు. ఈ ప్రాంతంలోని ప్రముఖ కార్యకర్త అయిన సోనమ్ వాంగ్‌చుకెన్ నిరాహారదీక్షను ప్రారంభించాడు, అతని తీరని అభ్యర్థన లోయల గుండా ప్రతిధ్వనిస్తుంది మరియు ఈ మారుమూల భూమిని తమ ఇల్లు అని పిలిచే వారి హృదయాలతో ప్రతిధ్వనిస్తుంది.

వాంగ్‌చుకెన్ నిరసన వెనుక కారణాలు లడఖ్ ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లలో లోతుగా పాతుకుపోయాయి. సంవత్సరాలుగా, ఈ ఉత్కంఠభరితమైన అందమైన ప్రాంతం పర్యావరణ క్షీణత నుండి సామాజిక-ఆర్థిక అసమానతల వరకు సమస్యలతో పోరాడుతోంది. అయితే, అధికారులు ఇటీవల తీసుకున్న నిర్ణయాలే వాంగ్‌చుకెన్‌ను ఈ తీవ్రమైన చర్య తీసుకునేలా చేసింది.

అతని నిరసన యొక్క గుండె వద్ద భూమి హక్కులు మరియు పర్యావరణ పరిరక్షణ యొక్క వివాదాస్పద అంశం ఉంది. పెళుసుగా ఉండే పర్యావరణ వ్యవస్థతో లడఖ్, తనిఖీ చేయని అభివృద్ధి మరియు ప్రబలమైన పర్యాటకం యొక్క భారాన్ని ఎదుర్కొంటోంది. అనేక మంది స్థానికులతో పాటు వాంగ్‌చుకెన్, పర్యాటకుల అపరిమితమైన ప్రవాహం మరియు భారీ-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు తమ భూమిని మరియు జీవన విధానాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తాయని భయపడుతున్నారు.

అంతేకాకుండా, వాంగ్‌చుకెన్ యొక్క నిరాహారదీక్ష, పాలన మరియు ప్రాతినిధ్య విషయాలలో లడఖ్ ప్రజలు ఎదుర్కొంటున్న నిర్లక్ష్యానికి పదునైన గుర్తుగా పనిచేస్తుంది. సాంస్కృతికంగా సంపన్నమైన మరియు పర్యావరణ సున్నిత ప్రాంతం అయినప్పటికీ, లడఖ్ తరచుగా అధికార కారిడార్‌లలో పక్కకు తప్పుకుంటుంది, సుదూర రాజధానులలో వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా చాలా దూరంగా నిర్ణయాలు తీసుకుంటుంది.

తన ధిక్కార చర్య ద్వారా, వాంగ్‌చుకెన్ ఈ ముఖ్యమైన సమస్యలపై దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నిస్తాడు మరియు లడఖ్ భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే టేబుల్ వద్ద సీటును డిమాండ్ చేశాడు. అతని నిరాహారదీక్ష కేవలం వ్యక్తిగత త్యాగం కాదు, అతను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజల సామూహిక వేదన మరియు ఆకాంక్షలను సూచించే సంకేత సంజ్ఞ.

ప్రతికూల పరిస్థితులలో, వాంగ్‌చుకెన్ యొక్క నిరసన అహింసా ప్రతిఘటన యొక్క స్ఫూర్తిని కలిగి ఉంటుంది, ఇది చాలా కాలంగా న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడుతున్న ఉద్యమాల లక్షణం. శాంతియుత మార్గాల ద్వారా మార్పు తీసుకురావాలనే అతని దృఢ సంకల్పం అసాధారణ పరివర్తనలను ప్రభావితం చేసే సాధారణ వ్యక్తుల శక్తిని విశ్వసించే వారందరికీ ప్రేరణగా ఉపయోగపడుతుంది.
రోజులు గడుస్తున్న కొద్దీ మరియు వాంగ్‌చుకెన్ ఆరోగ్యం క్షీణిస్తున్న కొద్దీ, లడఖ్ ప్రజల మనోవేదనలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అట్టడుగు వర్గాలకు చెందిన వారి గొంతులను వినేందుకు మరియు అందరినీ కలుపుకొని మరింత సుస్థిరమైన భవిష్యత్తు కోసం పని చేయడానికి అధికార స్థానాల్లో ఉన్నవారికి ఇది మేల్కొలుపు పిలుపు.
అంతిమంగా, సోనమ్ వాంగ్‌చుకెన్ నిరాహారదీక్ష కేవలం ఒక వ్యక్తి యొక్క పోరాటానికి సంబంధించినది కాదు, బలీయమైన సవాళ్లను ఎదుర్కొంటూ తన గుర్తింపును, సంస్కృతిని మరియు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పోరాడుతున్న సంఘం యొక్క స్థితిస్థాపకతకు నిదర్శనం. ప్రపంచంలోని అత్యంత మారుమూల ప్రాంతాలలో కూడా, అన్యాయం యొక్క ప్రతిధ్వనిని నిశ్శబ్దం చేయలేమని, కలలు కనే వారి హృదయాలలో మంచి రేపటి కోసం తపన ప్రకాశవంతంగా మండుతుందని ఇది గుర్తుచేస్తుంది.




# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం**

**- సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




జగిత్యాల మార్చ్ 14 (ప్రజామంటలు):
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ ఇవ్వాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని తెలిపారు.

యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించ వచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టైలరింగ్ లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వారం ఏకరూప దుస్తుల కుట్టు పురోగతిని పరిశీలించాలని, ప్రతి విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏక రూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్ రావు, సి.పి.ఓ.పూర్ణ చందర్, మైనింగ్ అధికారి రాథోడ్ విజయ్ కుమార్, మెప్మ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

**పార్టీలకతీతంగా పనిచేస్తా**

**తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుస్తా**

**గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరూ ఇబ్బందులు పడొద్దు**



సైదాపూర్ మార్చ్ 14 (ప్రజామంటలు):
హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం పార్టీలకతీతంగా పనిచేస్తా. తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుస్తా.గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరూ ఇబ్బందులు పడొద్దు. గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరూ ఇబ్బందులు పడొద్దు. నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది. పాఠశాలల్లో ఏది కావాలన్నా చేయిస్తా. విద్యకు సర్కారు అధిక ప్రాధాన్యం వైద్య పరంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైదాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కలెక్టర్ పమేలా సత్పతి హాజరు. పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. గురువారం సైదాపూర్ మండలం వెన్కపల్లి గ్రామంలో మండలానికి సంబంధించి దాదాపు కోటి రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శంకుస్థాపన చేశారు. అమ్మన గుర్తి గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టనున్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెన్కపల్లిలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కోసం ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం దాదాపు మూడున్నర కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు. విద్యకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, పాఠశాలల సమాగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా సేవలందించేందుకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామని చెప్పారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మన గుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన కాయిత యాదగిరి రెడ్డిని మంత్రి ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ అమరేంద్ర, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్, ఎంపీటీసీలు జంపాల సంతోష్, లంక దాసరి అరుణ, ఓదెలు, చాంద్ పాషా, మల్లేశం, ఎంపీడీవో యాదగిరి, తహసిల్దార్ మంజుల, నాయకులు సుధాకర్, గుండారపు శ్రీనివాస్, కిష్టయ్య భాస్కర్ రెడ్డి, రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# 42వ సారి టైటిల్ కైవసం చేసుకున్న 'ముంబయి'..!




తాజాగా జరుగుతున్న 2024 రంజీ ట్రోఫీ ఫైనల్? లో విదర్భ పై ముంబయి ఘన విజయం సాధించింది. మొదట్లో వన్ సైడ్ గా జరిగిన మ్యాచ్ చివరికి హెూరాహెూరీగా సాగింది. కాకపోతే చివరకి 169 పరుగుల తేడాతో విదర్భ పై నెగ్గిన ముంబయి 42వ సారి రంజీ ఛాంపియన్? గా అవతరించింది. చివరిసారిగా ముంబయి జట్టు 2015 - 16లో టైటిల్ గెలిచింది. 538 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ రెండో ఇన్నింగ్స్ ?లో కాస్త గట్టిగానే పోటీ ఇచ్చి 368 పరుగులకే కుప్పకూలింది. గడిచిన ఎనిమిదేళ్లలో ముంబయి రంజీ ట్రోఫీ ఛాంపియన్ ?గా నిలివడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్క లో రుణ్ నాయర్ 74, అక్షయ్ వాడ్కర్ 102, హర్ష్ దూబే 65 పరుగులతో రాణించారు. ఇక ముంబయి బౌలర్ల విషయానికి వస్తే తనుశ్ కొటియన్ 4, ముషీర్ ఖాన్ 2, తుషార్ దేశ్?పాండే 2 షమ్స్ ములాని 1 వికెట్లను నేలకూల్చారు. భారీ లక్ష్య ఛేదనలో భాగంగా విదర్భ ఒకానొక దశలో 352-5 తో గెలుపు గెలుపు వైపు ప్రయాణించింది. ఆ సమయానికి అక్షయ్ వార్కర్ (102), వార్ష్ దూబే (65) పరుగులతో క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ కలిసి ఆరో వికెట్?కు 130 పరుగుల భాగస్వామ్యం చేయడంతో ముంబయిని కాస్త ఆందోళనలో పడేసారు. ఈ సమయంలో తనష్ కొటియన్ 353 పరుగుల వద్ద సెంచరీ హీరో అక్షయ్? ను పెవిలియన్ కి పంపడంతో ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత వరుసగా కేవలం 15 పరుగుల వ్యవధిలో చివరి 5 వికెట్లు కోల్పోయింది. దింతో కప్ ముంబై వశమైంది.

# మండలానికి ఐదు కోట్ల 93 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

## తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు
## 90 రోజుల్లోనే గ్యారెంటీలు అమలు
## కాలువలు నిర్మించి రైతులకు నీరు అందిస్తాం
## మంత్రి పొన్నం ప్రభాకర్







భీమదేవరపల్లి మార్చ్ 14 (ప్రజామంటలు): తెలంగాణాలో కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి 90 రోజులే గడిచినా గత శాసనసభ ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు గ్యారంటీలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ఎంపిడివో కార్యాలయం వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సుమారు 5 కోట్ల 93 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి నుండి భీమదేవరపల్లి ఐదు కోట్ల, నిధులతో రోడ్ల వెడల్పు చేయడానికి ఇతర అభివృద్ధి పనులకు కేటాయించారు.

**మిషన్ భగీరథ, ఓపెన్ జిమ్స్ విద్య మౌలిక సదుపాయాలకు నిధుల కేటాయింపు:**
సుమారు మిషన్ భగీరథ విభాగం గ్రామీణ నీటి సరఫరా శాఖ నుండి 35 లక్షల వ్యయంతో మండలంలోని ఆరు పనులకు ఓపెన్ జిమ్స్ కొరకు 30 లక్షల నిధులతో తెలంగాణ విద్య మౌలిక వసంతులు అభివృద్ధి సంస్థ నుండి ఏడు చోట్ల వంటగది నిర్మాణాలకు 28 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ:
ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో 49 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం ఎన్నికలకు ముందే రాజకీయాలని, ఎన్నికల తర్వాత రాజకీయాలు లేవని వ్యాఖ్యానించారు. భీమదేవరపల్లిలో ఎక్కడ ఏ పనులు ఉన్నా పూర్తి చేయాలని సూచించారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే విద్యా సంవత్సరంలోపు పాఠశాలలో ఎన్ని సమస్యలు ఉన్న పూర్తి చేయాలని ఆదేశించారు.

**అందరికీ అందుబాటులో ఉంటా:**
మీ దగ్గర ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 25 కోట్ల మంది ప్రయాణం చేశారు. మీ ఎమ్మెల్యే ఎవరు అని చెప్పితే మీకు గౌరవం దక్కేలా చేస్తానని అన్నారు. తెలంగాణ కోసం ఆనాడు సీమఁధ్ర ఎంపీలతో కొట్లాడానని, ఈనాడు రాష్ట్రంలో ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తున్నామని అన్నారు.

**పక్కాగా ప్రభుత్వ గ్యారంటీలు అమలు:**


500 కే గ్యాస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయ్యానని, హుస్నాబాద్ నియోజకవర్గం అయిన తర్వాత మొదటిసారి మంత్రి అయ్యానని అన్నారు. హుస్నాబాద్ నుండి ఎవరు వచ్చినా ముందు వాళ్ళని కలిసిన తర్వాతనే వేరే వాళ్ళని కలుస్తున్నానని, వారి సమస్యలు పరిష్కరించడమే నా ప్రాధాన ధ్యేయం అన్నారు.

**ఆర్టీసీలో కొత్త బస్సులు, కొత్త ఉద్యోగాలు:**
2013 లో ఉన్న ఆర్టీసీ వాళ్ళకి కోట్ల బాండ్స్ ఇచ్చామని, ఆర్టీసీ ఉద్యోగులకు 21% టిఆర్పి ఇచ్చాం అన్నారు. కొత్త బస్సులు, కొత్త ఉద్యోగుల నియామకాలు చేపడుతున్నామని అన్నారు. ఒక సోదరుడుగా మీకు ఏ సమస్య ఉన్నా అందులో భాగస్వామిని అవుతా అని హామీ ఇచ్చారు. రైతులకు నీళ్లు ఇబ్బందులు ఉన్నాయని వాటి సమస్య పరిష్కరిస్తామని అన్నారు.

**గౌరవెల్లి ప్రాజెక్టు నీటితో నియోజకవర్గం సస్యశ్యామలం చేస్తా:**
ఈ మండలంలోని గౌరవెల్లి నుండి నీళ్లు రావాలని గౌరవేల్లికి కాలువలు ఇటు కూడా తీసుకొస్తా అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు గౌరవెల్లి ద్వారా నీళ్లు ఇవ్వడమే నా లక్ష్యం అన్నారు. ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, త్వరలోనే కాలువలు నిర్మించి పంట పొలాలకు నీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఏఈ రాజ మల్లారెడ్డి, ఎంపీఓ నాగరాజు, వైస్ ఎంపీపీ మాడుగుల ఏఁబ్రా, స్థానిక ఎంపిటిసి సాతూరి రమాదేవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, వెంకటనారాయణ, వివిధ శాఖ అధికారులు వివిధ గ్రామాల ఎంపిటిసిలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇలాంటి సినిమా ఎప్పుడూ రాలే
## గామిపై విశ్వక్‌సేన్ వ్యాఖ్య



విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి' ద్వారా విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా తిరుపతి వెళ్లిన విశ్వక్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చాలా రిస్క్ చేసి 'గామి' తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేళ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. నేను ఓవర్ కాన్ఫిడెన్స్‌తో చెబుతోన్న మాటలు కావు. సినిమా రిలీజైన నాలుగు రోజులకు చెబుతున్నానంటే నాకెం త నమ్మకముందో అర్థం చేసుకోవాలి. కొందరు కావాలనే నెగెటివ్ రివ్యూ ఇస్తున్నారు. ఇదంతా ఎవరు చేస్తున్నారో తెలియదు. వారి గురించి పట్టించు కునేంత సమయం నాకు లేదు' అన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకు లకు విశ్వక్ ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో ఇది రానుంది. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, వినోదం నిండిన కథతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో ఆయన పూర్తి మాస్ గెటప్‌లో కనిపించను న్నారు. నేహాశెట్టి హీరోయిన్‌గా అలరించనున్నారు. ఇప్పటికే పాటలకు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సినిమాల ఎంపికలో రాజమౌళి సలహా పాటిస్తా
### బాలీవుడ్ టి అలియా భట్ వెల్లడి




సినిమాల ఎంపిక విషయంలో తనకు రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. ఆయన దర్శకత్వంలో 'ఆర్‌ఆర్‌ఆర్'లో నటించిన మెప్పించారు అలియా. తాజాగా ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దర్శకధీరుడు ఇచ్చిన సలహాను పంచుకున్నారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. అదే విషయం రాజమౌళికి చెప్పాను. 'ఏది ఎంచుకున్నా ప్రేమతో చేయండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులు మీ నటనను ప్రశంసిస్తారు. మీకు కనెక్ట్ అవుతారు. ఈ ప్రపంచంలో ప్రేమతో చేసే పనికి మించిన గొప్పది ఏదీ లేదు' అని ఆయన చెప్పారు. అప్పటి నుంచి అదే పాటిస్తున్నా. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. నిజం చెప్పాలంటే నాకు సహనం తక్కువ. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించు కున్నా' అని అలియా తెలిపారు. ప్రస్తుతం అలియా ప్రధానపాత్రలో 'జిగ్రా' రూపొందుతోంది.వాసన్ బాలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తన ప్రొడక్షన్స్‌పై కరణ్ జోహార్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27న విడుదల కానుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలను అలియా పంచుకోగా అవి ఆకట్టుకున్నాయి.

## మమితా బైజు నటన అద్భుతం
### ప్రమలు హీరోయిన్‌కు రాజమౌళి కితాబు



'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్) ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంఎ÷-లాయ్ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్)లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించక పోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసన ఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు' 16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామ చంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది. అలా నటనపై ఆసక్తి లేకుండానే తెరంగేట్రం చేసింది. అప్పుడు తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆమె తండ్రి బైజు.. వైద్యుడు. తనలాగే కుమార్తెనూ డాక్టర్‌ని చేయాలనుకున్నారాయన. కానీ, మమితకు అది ఇష్టం లేదట. సినీ రంగంలోనే



రాణిస్తానంటోంది.

## శేఖర్ కమ్ములతో నాగ్, ధనుష్ సినిమా

కుబేర' కోసం దర్శకుడు శేఖర్ కమ్ములతో చేతులు కలిపారు కథానాయకులు ధనుష్, నాగార్జున. ఈ ముగ్గురి కలయికలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ సినిమా కొత్త షెడ్యూల్ బ్యాంకాక్‌లో ప్రారంభమైనట్లు చిత్ర బృందం బుధవారం ప్రకటించింది. నాగార్జునతో పాటు మరికొందరు కీలక నటులు ఈ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా యాక్షన్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించ నున్నారు. మాఫియా నేపథ్యమున్న ఓ ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మి.

## జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఎఎం రత్నం శుభాకాంక్షలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్‌లో సంచలన విజయాన్ని నమోదు చేసిన 'ఖుషి' చిత్రాన్ని నిర్మించిన నిర్మాత ఏఎమ్ రత్నం.. తాజాగా సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రజా సేవయే ధ్యేయంగా సిద్ధాంత పరమైన ఆశయాలతో, ధృఢసంకల్పంతో నిర్మించిన జనసేన పార్టీ దశాబ్ద కాలం పూర్తి చేసుకొని, పదకొండవ సంవత్సరంలోకి ప్రవేశించిన తరునాణ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. 'ప్రజా సేవయే ధ్యేయంగా సిద్ధాంతపరమైన ఆశయాలతో, ధృఢసంకల్పంతో నిర్మించిన జనసేన పార్టీ దశాబ్ద కాలం పూర్తి చేసుకుని, పదకొండవ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజా సేవ మార్గంలో ఆయన ప్రయాణం దిగ్విజయంగా ముందుకు సాగాలని, ప్రజలకు మేలు జరగాలని, ఆయన కోరిక నెరవేరాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా జనసైనికులకు, వీర మహిళలకు శుభాకాంక్షలు..' అని ఏఎం రత్నం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఓ పిక్‌ని కూడా పోస్ట్ చేశారు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఏఎం రత్నం 'హరిహర వీరమల్లు' అనే చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ దర్శకుడు. ఈ సినిమా దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తయినట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీగా ఉండటంతో.. ఈ సినిమా షూటింగ్‌కు బ్రేక్ పడింది.




## రవికుల రఘురామ ట్రైలర్ విడుదల

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'.చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో.. సినిమా నిర్మాణం పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మిస్తున్నారు. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్సిక జంటగా నటిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు విడుదలైన 'చందమామే', 'ప్రాణాలే' సాంగ్స్ శ్రోతలని అలరించగా.. తాజాగా మేకర్స్ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విలక్షణ నటుడు విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదల చేశారు.ట్రైలర్ విడుదల అనంతరం విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. మార్చి 15న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. అలాగే ఈ సినిమాకు వర్క్ చేసిన నటీనటులు, సాంకేతికనిపుణులందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. చిత్ర విడుదల సందర్భంగా మూవీ యూనిట్‌కు అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. ట్రైలర్ విడుదల చేసిన విలక్షణ నటుడు విజయ్ సేతుపతికి మా టీమ్ తరపున ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్‌తో ఈ సినిమా రేంజే మారిపోయింది. ట్రైలర్ ఆయనకు నచ్చినందుకు సంతోషంగా ఉంది. ట్రైలరే కాదు.. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సంగీత దర్శకుడు సుకుమార్ పమ్మి ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. సినిమా విడుదల తర్వాత ఒక మంచి సినిమా తీశామని మాకు, చూశామని ప్రేక్షకులకు అనిపించేలా.. ఈ సినిమా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.




EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com